# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

శనివారం, 30 నవంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## వారికే ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యం: సీఎం



హైదరాబాద్: అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుధ్య కార్మికులకు పెద్దపీట వేస్తామన్నారు. పూర్తిస్థాయి సిబ్బందితో



# లగచర్లకు శుభం!

## భూసేకరణ నోటిఫికేషన్ ఉపసంహరణ.. రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయం

### ఫార్మా విలేజ్‌ల స్థానంలో ఇండస్ట్రియల్ పార్కు

### భూసేకరణ ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించిన టీజీఐఐసీ

### త్వరలో కొత్త నోటిఫికేషన్ ఇవ్వనున్న సర్కారు

హైదరాబాద్/వికారాబాద్, నవంబర్ 29: వికారాబాద్ జిల్లా దుద్యాలం మండంలోని లగచర్ల, పోలేపల్లి, హకీంపేట గ్రామాల్లో ఫార్మా విలేజ్‌లు ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ కోసం జారీచేసిన ఉత్తర్వులను ప్రభుత్వం శుక్రవారం ఉపసంహరించకున్నది. ఫార్మా విలేజ్‌ల స్థానంలో ఇండ స్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది.

లగచర్ల, పోలేపల్లి, హకీంపేట గ్రామాల్లో భూసేకరణ కోసం ప్రభుత్వం ఆగస్టు 1న నోటిఫికేషన్‌ను జారీచేసింది. ప్రజలు, రైతుల ఆందోళన నేపథ్యంలో సర్కారు నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా ఒక్క లగచర్లలోనే 632 ఎకరాలను సేకరించాలని నిర్ణయించింది. ఫార్మా పరిశ్రమల ఏర్పాటును లగచర్ల రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు కలెక్టర్‌తో పాటు అధి కారులు గ్రామసభను నిర్వ హించగా.. ఆ సభ రణరంగంగా మారింది. ఏకంగా కలెక్టర్‌పై దాడి జరిగింది. అధికారులపై కొందరు కర్రలు, రాళ్లతో దాడులు చేశా రు. లగచర్ల సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో ఉండటంతో ఈ ఘటన సంచలనంగా మారింది. దేశవ్యాప్తం గా చర్చకు దారితీసింది. ఫార్మా పరిశ్రమల ఏర్పాటును ప్రజలు వ్యతిరే కిస్తున్న నేపథ్యం లో ఇప్పుడు అదే ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

**ఉద్యోగాలు..:** ఫార్మా కంపెనీలకు తప్పితే.. వేరే పరిశ్రమలకు తమ భూములు ఇచ్చే ఆలోచలలో లగ చర్ల రైతులు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఇండస్ట్రియల్ పార్కును ఏర్పా టు చేయాలని నిర్ణయించింది. దీని వల్ల స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఇండస్ట్రియల్ పార్కు పేరుతో భూ సేకరణకు కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం త్వరలో ఇవ్వనుంది.

**ప్రభుత్వానికి మరింత చెడ్డపేరు రావద్దనే..**

సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మాసిటీ భూ సేకరణ అంశం తీవ్ర రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. లగచర్ల ఘటనతో అధికార, ప్రతిప క్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా అధికారులపై దాడి, ఆ తరువాత అర్ధరాత్రి గ్రామ స్తులను పోలీసులు అరెస్టు చేసిన తీరు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసింది. ఇదే అవకా శంగా ప్రతిపక్షాలు బాధితులను ఢిల్లీకి తీసుకెళ్లి జాతీయ మానవ హక్కుల సంఘాన్ని, ఎస్సీ, ఎస్టీ కమిషన్లను ఆశ్రయించడం, లగచర్ల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వా న్ని హక్కుల కమిషన్లు వివరణ కోరడం వంటి అంశాలు సీఎం రేవంత్‌తో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందిగా మారాయి. లగచర్ల సంఘ టనతో పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చిందనే ప్రచారం సొంత పార్టీలో జరిగింది. ఈ నేపథ్యంలోనే లగచర్ల ఘటనతో పార్టీకి, ప్రభుత్వానికి మరింత చెడ్డపేరు రావద్దనే ఉద్దేశంతోనే ఫార్మాసిటీ భూ సేకరణను నిలిపి వేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

**గెజిట్ విడుదల..**

లగచర్ల ఫార్మాసిటీ భూ సేకరణను నిలిపి వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం శుక్రవారం భూ సేకరణ చట్టం 2013 లోని సెక్షన్ 93 అనుగుణంగా ఉపసంహరణ గెజి ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దుద్యా ల మండలం లగచర్ల గ్రామంలో ఫార్మాసిటీ ఏర్పాటుకు 01-08-2024 నాడు నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. అట్టి నోటిఫికే షన్‌ను ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొన్నారు.

**28 మంది రైతులు జైలులో..**

నవంబర్ 11న లగచర్లలో జిల్లా కలెక్టర్, అధికారులపై దాడి ఘటనలో 40 మందికి పైగా



# మరో ఉద్యమమే

### ప్రజలను జాగృతం చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్

**హైదరాబాద్, నవంబర్ 29:** తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావా లని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గులాబీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన 'దీక్షా దివస్'లో ఆయన మాట్లాడారు. తెలంగాణ అస్తిత్వంపై గుజరాత్ గులాములు, ఢిల్లీ కీలుబొమ్మలు దాడి చేస్తున్నారని బీజేపీ, కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి అన్నారు. ఆ రెండు పార్టీలకు చెందిన ఎంపీలు పార్లమెంట్‌లో మౌనవ్రతం చేస్తున్నారని, ప్రజాసమస్యలపై గళమెత్తే ఎంపీనే లేకపోయాడని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై గళమెత్తే పార్టీ ఏదైనా ఉందంటే అది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. లగచర్లలో భూసేకరణ విరమణ కేవలం బీఆర్ఎస్‌తో పాటు

# ఇథనాల్ ఫ్యాక్టరీకి సై అన్నది కేసీఆరే

### గుట్టు చప్పుడు కాకుండా మంత్రివర్గ ఆమోదం

### తప్పుడు వివరాలతో

### కేంద్ర పర్యావరణ అనుమతులు

### రెడ్ కేటగిరీ ఫ్యాక్టరీకి గ్రీన్ కేటగిరీ సర్టిఫికెట్


### బీఆర్ఎస్ నాయకుని కోసమే

### ఫైల్‌పై అప్పటి సీఎం కేసీఆర్ సంతకం

**హైదరాబాద్, నవంబర్ 29:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన దిలావర్‌పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీ అంశం అటు ఇటు తిరిగి మాజీ సీఎం కేసీఆర్ మెడకు చుట్టుకుంటున్నది. దీంతో ఇప్పటి వరకు ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై అలుముకున్న చిక్కు ముడులు వీడుతున్నాయి. అవాస్తవాలతో ప్రజల్లో అపో హలు సృష్టించి వారు ఆవేదనతో ప్రభుత్వానికి ఎదురు తిరిగేలా చేస్తున్న బీఆర్ ఎస్ నాయకుల అధినేత కేసీఆరే సమస్యకు మూలకారణమని బయటపడింది. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానికులు చేస్తున్న ఆందోళనలో అర్థం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబట్టడంతో నిజాలను బహిర్గతం చేసేం దుకు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నది. అయితే గత ప్రభుత్వ హయాంలో ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతి ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులే స్థానికుల పక్షాన చేరి ఆందోళన చేస్తుండటం మరింత ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. అసలు విషయం తెలియక స్థానిక ప్రజలు ప్రభుత్వ అధికారులపై దాడులకు సైతం వెనుకాడట్లేదు.

**అంతా కేసీఆర్ డైరెక్షన్‌లోనే..**

ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును ఆసరా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటం పెట్టాలకున్న బీఆర్ఎస్ వ్యూహం బెడిసికొట్టింది. వాళ్లు తీసుకున్న గోతిలో వాళ్లే పడినట్లుంది. ఇథనాల్ ఫ్యాక్టరీ బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి కుమారునిదే



The DPE has stated that the fees for application for grant of LOI for ... and manufacture of spirits, fees for transfer of license etc., were fixed in th... and therefore need to be revised. Further stated that keeping in view o... revenue certain amendments are proposed to Telangana Distillery (Manu... Spirits) Rules, 2006 regarding enhancement of fees and issue of Letter of I... new Primary Distilleries in the State. The details of the amendment pr... enclosed herewith.

The DPE has submitted that, the existing (8) primary licenses already ... the excise year 2022-23. In this context it is requested that the proposed ... Distillery Excise Tax should be made applicable to existing distilleries w.e.f. excise year 2023-24. In the event of approval, government will get additional revenue of Rs.16 crores (one time) and Rs.25.38 crores (annually).

With the above, the DPE, Hyd., has submitted that the proposal for amendment to Telangana Distillery (Manufacture of Spirits) Rules, 2006 regarding enhancement of Fees and issue of Letter of Intent for (8) new Primary Distilleries in the State (with amended conditions) are sent to Government for consideration and issue of necessary orders as deemed fit in the matter.

In view of the above, it is submitted for orders whether the proposal of the DPE, Hyd., for amendment to Telangana Distillery (Manufacture of Spirits) Rules, 2006 regarding enhancement of Fees and issue of Letter of Intent to (8) new Primary Distilleries in the State, may be agreed to. Accordingly a draft Memorandum to Council of Minister is placed below for approval. After approval the same may be placed before the Council of Minister for their approval.

After orders are passed, the file may be circulated to the Hon'ble CM through CS / Min (P&E) for approval on Para ( ) above.

AS(EX)
JS(EX)
M(I&E)
Min (PR Ex)
Placed before Cabinet for perusal and appropriate decision.
HCM K.Ch

అని ఆధారాలను ప్రభుత్వం బయటపెట్టింది. అప్పటి సీఎం కేసీఆర్ సంతకంతోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఆమోదం లభించిందని ప్రభుత్వం వెల్లడించింది. అయి తే కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి లేని ఉత్పత్తులకు అప్పటి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంపై సర్వత్రా అనుమానాలు రేకెత్తుతున్నా యి. బీఆర్ఎస్ నాయకు ని కంపెనీ కావడంతోనే ఆగమేఘాలపై ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పా టుకు మాజీ సీఎం కేసీఆర్ సంతకం చేశారని కాంగ్రెస్ ప్రభు త్వం ఆరోపిస్తుంది. ముఖ్యంగా ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇథనాల్ ఫ్యాక్టరీకి మినహాయింపు ఇవ్వడం వెనుక కేసీఆర్ పాత్ర ప్రధానంగా ఉందని ఆధారాలను ప్రభుత్వం సేకరించింది. స్థానిక



# రైతుబంధు కంటే.. బోనస్సే మేలు!

### సన్నాలకు బోనస్ వైపే మొగ్గు చూపుతున్న రైతులు

- రైతులు కోరిన వాటినే సర్కార్ అమలు చేస్తుంది
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- చరిత్రలో నిలిచేలా ధాన్యం దిగుబడి: మంత్రి ఉత్తమ్
- అమిస్తాపూర్‌లో రెండోరోజూ 'రైతుపండుగ'
- నేటి ముగింపు వేడుకకు సీఎం రేవంత్‌రెడ్డి


**మహబూబ్‌నగర్, నవంబర్29:** రైతుభరోసా కంటే ప్రభుత్వం సన్నాలకు ఇచ్చే రూ.500 బోనస్ బాగుందని రైతులంటున్నారని, పెట్టుబడి సాయం కంటే ఎకరాకు రూ.1,500 అందే బోనస్ వైపే వారు మొగ్గు చూపుతున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజపాలన విజయోత్స వాల్లో భాగం గా మహబూబ్‌నగర్ జిల్లాలోని అమిస్తాపూర్‌లో శుక్రవారం నిర్వ హించిన రెండోరోజు 'రైతుపం డుగ'లో ఆయన మాట్లాడారు. తమప్రభుత్వం ఓట్ల రాజకీయాలు చేయదని, ప్రజల బాగోగుల కోసం మాత్రమే

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 30 నవంబర్, 2024

# ఇథనాల్ ఫ్యాక్టరీకి సై అన్నది కేసీఆరే

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీ నుంచి ఎన్‌వోసీ కూడా తీసుకోకుండా ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభించడం, గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీఎస్ ద్వారా రెడ్ కేటగిరి ఫ్యాక్టరీకి అత్యవసరం పేరిట అనుమతులు ఇవ్వడం వెనుక భారీగా గోల్‌మాల్ జరిగిందని కాంగ్రె స్ ప్రభుత్వం సందేహాలు వ్యక్తం చేస్తుంది. ప్రతిష్టాత్మకమని చెప్పుకునే టీఎస్ బీఆర్ఎస్ నాయకులకు లాభం చేకూర్చేందుకు రైతులకు సైతం అన్యాయం చేయడా నికి వెనుకాడకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు ఇచ్చిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది.



The DPE has stated that the fees for application for grant of LOI for ... and manufacture of spirits, fees for transfer of license etc., were fixed in ... and therefore need to be revised. Further stated that keeping in view ... revenue certain amendments are proposed to Telangana Distillery (Manu... Spirits) Rules, 2006 regarding enhancement of fees and issue of Letter of I... new Primary Distilleries in the State. The details of the amendment pr... enclosed herewith.

The DPE has submitted that, the existing (8) primary licenses already ... the excise year 2022-23. In this context it is requested that the proposed ... Distillery Excise Tax should be made applicable to existing distilleries w.e.f. excise year 2023-24. In the event of approval, government will get additional revenue of Rs.16 crores (one time) and Rs.25.38 crores (annually).

With the above, the DPE, Hyd., has submitted that the proposal for amendment to Telangana Distillery (Manufacture of Spirits) Rules, 2006 regarding enhancement of fees ... Distilleries in the State, may be agreed to. Accordingly a draft Memorandum to Council of Minister is placed below for approval. After approval the same may be placed before the Council of Minister for their approval.

After orders are passed, the file may be circulated to the Hon'ble CM through CS / Min (P&E) for approval on Para ( ) above.

Placed before Cabinet for perusal and appropriate decision.

...No.31947/Ex.II(2)/2022]

Rev (Ex.

:: 3 ::

11. Please see orders obtained from the Hon'ble CM through CS / Min (P&E) a... 10 ante and due to exigency, it is for orders whether two (2) draft orders i.e., ar... to Telangana Distillery (Manufacture of Spirits) Rules, 2006, regarding enhan... fees and issue of LOI to (7) new Primary Distilleries except for M/s. Sentini Bio ... Ltd., Nalgonda District (due to Model Code of Conduct), is prepared and placed ... approval, pending ratification of the Council of Ministers.

Directors & Key Managerial Personnel of Pmk Distillations

### నిబంధనల ఉల్లంఘన జరిగింది..

దేశంలోని ఎక్కడైనా, ఏ రాష్ట్రంలో ఫ్యాక్టరీలు, పరిశ్రమలు ప్రారంభించాలంటే మొదట కేంద్ర పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కేంద్ర పర్యావరణ శాఖ ఇచ్చే అనుమతుల్లో నాలుగు కేటగిరిలు ఉంటాయి. రెడ్ కేటగిరి, ఆరెంజ్ కేటగిరి, గ్రీన్ కేటగిరి, వైట్ కేటగిరి... అయితే స్థాపించే ఫ్యాక్టరీలు స్థానికంగా ఉండే ప్రజలకుగానీ, పర్యావరణానికిగానీ ఎలాంటి హానీ చేయకుండా ఉంటే వాటికి గ్రీన్, వైట్ కేటగిరిల కింద అనుమతులు లభిస్తాయి. ఒక మోస్తరులో హానికారకం అయిన కంపెనీలకు ఆరెంజ్ కేటగిరి అనుమతులు జారీచేస్తారు. స్థానికంగా అధిక స్థాయిలో హాని కల్గించే కంపెనీలకు మాత్రం రెడ్ కేటగిరిలో అనుమతులు ఇస్తారు. అయితే వాస్తవానికి దిలావర్‌పూర్‌లో ఏర్పాటు చేసే ఇథనాల్ ఫ్యాక్టరీ రెడ్ కేటగిరిలోకి వెళ్లాల్సిన ఫ్యాక్టరీ. కానీ ఇక్కడే అసలైన గోల్‌మాల్ జరిగింది. ఈ ఫ్యాక్టరీలో కేవలం ఫ్యూయల్ ఇథనాల్ మాత్రమే ఉత్పత్తి చేస్తామని దరఖాస్తు చేసుకుని కేంద్ర పర్యావరణ అనుమతులు తీసుకున్నారు. కానీ దిలావర్‌పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీలో ఇథనాల్, ఎక్స్‌ట్రా న్యూటల్ ఇథనాల్, ఇండస్ట్రీయల్ స్పిరిట్స్, అబ్జల్యూట్ ఆల్కహాల్ వంటి హానికారకాలను కూడా ఉత్పత్తి చేసేటట్లు గోల్‌మాల్ చేశారు. అయితే ఇంత యధేచ్ఛగా ఇథనాల్ ఫ్యాక్టరీ యజమానులు ఈ ఉత్పత్తికి ధైర్యం చేయడానికి కారణం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, అప్పటి సీఎం కేసీఆర్. కేంద్ర పర్యావరణ అనుమతులను తుంగలో తొక్కి ఇథనాల్, ఎక్స్‌ట్రా న్యూటల్ ఇథనాల్, ఇండస్ట్రీయల్ స్పిరిట్స్, అబ్జల్యూట్ ఆల్కహాల్ వంటి వాటికి సైతం కేసీఆర్ క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది.

### ప్రజాభిప్రాయం లేకుండా.. గుట్టుచప్పుడు కాకుండా..

వాస్తవానికి ఆరెంజ్ కేటగిరి లేదా రెడ్ కేటగిరిలోని ఫ్యాక్టరీల ఏర్పాటుకు స్థానిక గ్రామ పంచాయతీగానీ, మున్సిపాలిటీ నుంచి గానీ నో అబ్జక్షన్ లెటర్ తీసుకోవడం తప్పనిసరి. దీంతోపాటు స్థానికంగా ఉండే ప్రజల అభిప్రాయాన్ని కూడా తీసుకోవాలి. కానీ గత పాలకులు నో అబ్జక్షన్ లెటర్ తీసుకోక పోగా స్థానికుల అభిప్రాయానికి కూడా మినహాయింపునిచ్చారు. ఫ్యూయల్ ఇథనాల్ ఉత్పత్తిని సాకుగా చూపించి, ప్రత్యేక అవసరం పేరిట గ్రామ పంచాయతీ నుంచి ఎన్‌వోసీతోపాటు ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా చేశారు. బీఆర్ఎస్ నాయకునికి చెందిన కంపెనీ కావడంతో మంత్రివర్గంలో అడ్డగోలుగా అనుమతులు జారీ చేశారు. అయితే కేంద్ర పర్యావరణ శాఖ నుంచి ఫ్యూయల్ ఇథనాల్‌కు అనుమతి తీసుకున్నప్పటికీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షించాల్సిన అవసరం ఉంటుంది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, కేసీఆర్‌గానీ తమకు తెలియకుండా జరిగిందని బుకాయించడానికి ఆస్కారమే లేదు. ముఖ్యంగా దిలావర్‌పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీకి సంబంధించిన అనుమతులపై అప్పటి సీఎంగా కేసీఆర్ సంతకాలు సైతం ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధారాలను బయటపెట్టింది. దీంతో గత ప్రభుత్వంలోనే అనుమతి ఇచ్చిన ఇథనాల్ ఫ్యాక్టరీ పాపానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చుట్టాలనుకున్న బీఆర్ఎస్ వ్యూహాలు బెడిసికొట్టాయి. ఇథనాల్ ఫ్యాక్టరీ విషయంలో ప్రభుత్వం వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టిన బీఆర్ఎస్ నాయకులే తెలంగాణ ప్రజానీకం ముందు దోషులుగా నిలబడాల్సి వచ్చింది.

# మరో ఉద్యమమే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల విజయమని కొనియాడారు. 1968- 71 వరకు తెలంగాణ ఉద్యమంలో 370 మందిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బలి తీసుకుందని గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్ర ఆత్మగౌరవం, అస్తిత్వం ప్రమాదంలో ఉందని, అందుకే తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసేందుకు సిద్ధమవుతున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ ప్రజలకు ఇప్పుడు 'జనతా గ్యారేజ్' అయిందని, ప్రజలకు ఏ కష్టమొచ్చినా కార్యాలయానికి తరలివస్తున్నారని అన్నారు. ఒకప్పుడు సమైక్యాంధ్రకు సంచులు మోసిన తెలంగాణ ద్రోహి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయి, తెలంగాణ అస్తిత్వంపై దాడి మొదలు పెట్టారని విరుచుకుపడ్డారు. పదవులను త్యాగం చేసి నాడు కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారని, స్వరాష్ట్రం కోసం ప్రాణ తాగ్యానికి సైతం సిద్ధపడిన మహా నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆయన పూనుకోకపోతే తెలంగాణ ఎప్పటికీ వచ్చి ఉండేది కాదన్నారు. తెలంగాణ పోరాటయోధులు చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమల ఏనాడూ ఉద్యమంలో వెనకడుగు వేయలేదన్నారు. షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య త్యాగాలను మరవొద్దన్నారు. నాటి హైదరాబాద్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, కేంద్రం ఎస్సార్సీ కమిషన్‌కు సిఫారుసులకు వ్యతిరేకంగా 1956లో బలవంతంగా ఆంధ్రప్రదే శ్‌లో కలిపారన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. ఆయన దీక్ష చేపడితే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తుచేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షంగా ఉండేదని, కాంగ్రెస్ పాలకులు వచ్చి పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టే కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో పేదలకు గూడు లేకుండా చేస్తుందని మండిపడ్డారు. రైతులకు రైతుభరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇవ్వడమెందుకు? తర్వాత వాటిని ఎగవేయడం ఎందుకని నిలదీశారు. తొలుత వేలసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు బసవతారకం ఆసుపత్రి నుంచి తెలం గాణ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్సీ మధుసూదనచారి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, పద్మారావు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, పార్టీ నాయకులు మాగంటి గోపినాథ్, , తలసాని సాయికుమార్, రాఘవ యాదవ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

# లగచర్లకు శుభం! భూసేకరణ నోటిఫికేషన్ ఉపసంహరణ..

(మొదటి పేజీ తరువాయి)

అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అందులో ఇప్పటివరకు 28 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, వీరంతా సంగారెడ్డి సబ్ జైలులో ఉన్నారు. సంచలనంగా మారిన ఈ కేసులో కొండగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని ఏ చేర్చారు. ఈయన కూడా ప్రస్తుతం జైలులోనే ఉన్నారు. లగచర్ల సంఘటన అనంతరం ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు నేరుగా ప్రభుత్వంపై విరుచుకపడటంతో ప్రభుత్వం ఇరకాటంలో పడింది. కొన్ని రోజులుగా అన్నివర్గాల నుంచి లగచర్ల బాధితులకు మద్దతు పెరగడంతో ప్రభుత్వం వెనుకడుగు వేసిందనే ప్రచారం జరుగుతోంది. దాడి ఘటనతో జైలుకు వెళ్లి నా తమ భూమిని కాపాడుకున్నామనే సంతోషంలో బాధిత కుటుంబీకులు ఉన్నారు.

### భూసేకరణ అధికారిగా సబ్ కలెక్టర్

ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ ప్రతిపాదనలను టీజీ ఐసీసీ ఇప్పటికే ప్రభుత్వానికి పంపింది. ఈ ఇండస్ట్రీయల్ పార్కులో కాలుష్య రహిత పలు కంపెనీలను ప్రభుత్వం ఏర్పటు చేయబోతోంది. అందులో టెక్స్టుల్ కంపెనీలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ భూసేకణ బాధ్యతను తాండూర్ సబ్ కలెక్టర్‌కు వికారాబాద్ కలెక్టర్ ఇప్పగించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ చేపట్టాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదే శించారు. దీంతో త్వరలోనే ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు కోసం భూసేకరణ ప్రక్రియ మొదలు కానుంది.

### కమ్యూనిస్టుల కృషి: తమ్మినేని

ఫార్మా విలేజ్‌లకు సంబంధించిన భూసేకరణ ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేయ డంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హర్షం వ్యక్తం చేశారు. 580 రైతులకు సంబంధించిన 632 ఎకరాల భూసేకరణ నోటిఫికేషన్ రద్దు కావడానికి కమ్యూనిస్టుల కృషే కారణమని చెప్పారు. ఇది లగచర్ల ప్రజలు సాధించిన విజయమన్నారు. ఇదే సమయంలో అమాయక రైతులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని తమ్మినేని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ భూముల్లో పరిశ్రమలను ఏర్పాటు చేసే ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు.

**1,358 ఎకరాల్లో ఫార్మాసిటీ..:** భూమిని కాపాడుకోవడం లగచర్ల భూ బాధితులకు జీవన్మరణ సమస్యగా మారింది. మూడు నెలల క్రితం ఫార్మాసిటీ ప్రతిపాదన వచ్చిన నాటి నుంచి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండల పరిధిలోని లగచర్ల, పోలెపల్లి, హకీంపేట్, రోటి బండ తండా, పులిచర్లగుట్ట తండాల పరిధిలో ఫార్మాసిటీ ఏర్పాటును ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ఐదు గ్రామాలకు చెందిన 1,358 ఎకరాల భూమిలో ప్రభుత్వం ఫార్మాసిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో 547 ఎకరాలు అసైన్డ్ భూమి, 90 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా 721 ఎకరాలు పట్టా భూమి ఉంది. మొత్తం 800 మంది రైతులు ఫార్మాసిటీ కోసం తమ భూములు కోల్పోతున్నారు. ఒక్కో రైతు సగటున ఎకరంన్నర భూమి కోల్పోతుండగా బాధిత రైతుల్లో ఎక్కువ శాతం సన్న చిన్న కారు రైతులే. అందులో అత్యధికంగా గిరిజనులే ఉన్నారు. వీరికి ఈ భూములు తప్ప వేరే జీవనోపాధి లేదు. దీంతో ఆ ఐదు గ్రామాల ప్రజలకు భూములు కాపాడుకోవడం జీవన్మరణ సమస్యగా మారింది. ప్రభుత్వం వెనక్కి తగ్గడంతో ఆ ఐదు గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# రైతుబంధు కంటే.. బోనస్సే మేలు!

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తుందని తెలిపారు. తమకు ఏది మంచిదో రైతులే చెప్పాలని, వారు కోరిన వాటిని ప్రభుత్వం అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. రైతుల అభిప్రాయాలను నేరుగా వినేందుకే రైతు సదస్సును ఏర్పాటుచేశామని వెల్లడించారు. రైతులు కోరుకున్న పథకాలనే ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టంచేశారు. రైతుల కోరుకుంటే రైతుభరోసా పథకంలో భాగంగా ఎకరాకు రూ.7,500 చొప్పున అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పాలమూరు కరువు జిల్లా అని, పేద జిల్లా అని ఇక ఎవ్వరూ అనకూడదన్నారు. భవిష్యత్తులో రాష్ట్రానికి అన్నం పెట్టే జిల్లాగా పాలమూరు అవతరించాలని ఆకాంక్షించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయిం చాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. యాసంగి పంటకు నీళ్లెప్పుడు ఇస్తారో నిర్ణయించాలని సూచించారు. పాలమూరు జిల్లా పచ్చబడితే ఇక బీడు భూములు ఉండవని వ్యాఖ్యానించారు. రైతులు ఆయిల్‌పాం సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతులు సాగు ప్రారంభిస్తే జిల్లాలో రెండు పామాయిల్ మిల్లులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మొదటి నాలుగేళ్ల పెట్టుబడిని ప్రభుత్వమే భరిస్తుందని, నాలుగు సంవత్సరాల తర్వాత అంతర పంట, ఇతర పంటలూ సాగు చేసి అదనపు ఆదా యాన్ని ఆర్జించవచ్చన్నారు. కాగా, శనివారం రైతుపండుగ ముగింపునకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతారని ప్రకటిం చారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జీ చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు జీ మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, తూడి మేఘా రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, పర్ణికరెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కమిషనర్ గోపి, రాష్ట్ర పౌర సరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, కలెక్టర్ విజయేంద్ర బోయి పాల్గొన్నారు

### వరిసాగులో తెలంగాణ టాప్: మంత్రి ఉత్తమ్

వరి సాగులో తెలంగాణనే టాప్ అని, యావత్ దేశానికి అన్నంపెట్టే స్థాయికి రా ష్ట్రం చేరుకుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వానకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, ఇది రాష్ట్ర చరిత్రలో ఆల్ టైం రికార్డుగా నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వం దొడ్డు రకానికి మద్దతు ధర ఇస్తుందని, అలాగే సన్నా లకు మద్దతు ధరతోపాటు క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ ఇస్తున్నదన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొంటుందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి, వ్యవసాయ పక్షపాతి అని, రైతులకు మేలు జరిగే పథకాలనే అమలు చేస్తామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.18 వేల కోట్లతో 21 లక్షల మంది రైతుల రుణమాఫీ చేశామన్నారు. మిగిలిన రైతుల రుణమాఫీపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన విడుదల చేస్తారని తేల్చిచెప్పారు.

### రైతుల కోసం రూ.54,280 కోట్లు

అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోనే తమ ప్రభుత్వం రైతుల కోసం రూ.54,280 వేల కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఈ నిధుల్లో రూ.10,444 వేల కోట్లు ఉచిత విద్యుత్ సబ్సిడీకే కేటాయించామని స్పష్టం చేశారు. పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించి, ఆ పథకానికి రూ.1,300 కోట్లు కేటాయించామన్నారు. బీమా పథకం అమలులో లేకపోవడంతో గడిచిన పదేళ్లలో రైతులు ఎంతో నష్టపోయారన్నారు. అలాగే ధాన్యం కొనుగోళ్లకు రూ.17,000 కోట్లు కేటాయించామన్నారు.

### నూటికి నూరు శాతం వడ్లను కొనాలి

కొన్న వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి అధికారులకు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచన: ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని నూటికి నూరు శాతం కొనాలని, ఆ వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో కలిసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులతో వానకాలం ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొన్న ధాన్యానికి శనివారం లోపు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి చెల్లింపులు చేయాలని అన్నారు. ప్రైవేటు వ్యాపారులు, మిల్లర్లు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో పాటు, బోనస్ కన్నా ఒక రూపాయి తక్కువకి కొనుగోలు చేయకుండా నియంత్రించాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. శనివారంలోపు పెండింగ్‌లో ఉన్న రైతులకు చెల్లించాల్సిన మొత్తం చెల్లింపులు చేయాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మేఘారెడ్డి, పర్ణికారెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, వంశీకృష్ణ, వాకిటి శ్రీహరి, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ డీఎస్ చౌహాన్, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# రామప్ప, సోమశిల అభివృద్ధికి రూ.141.84 కోట్లు

'సాస్కి' పథకం కింద కేంద్రం నిధులు
దేశ వ్యాప్తంగా 40 ప్రాజెక్టులకు నిధులు
తెలంగాణ పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తున్నాం : కిషన్ రెడ్డి




**హైదరాబాద్/న్యూఢిల్లీ/హనుమకొండ, నవంబరు 29:** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప, సోమశిల పర్యాటక సర్క్యూట్ ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్రం రూ.141.84 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. సాస్కి(స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్, యూనియన్ టెరిటోరిస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్టమెంట్) పథకం కింద ఈ నిధులను మంజూరు చేసినట్టు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు దేశ వ్యాప్తంగా 40 ప్రాజెక్టులను ఎంపిక చేసిన కేంద్రం సాస్కి కింద రూ.3,295.76 కోట్ల నిధులను మంజూరు చేసింది. 50 ఏళ్ల కాల వ్యవధితో వడ్డీరహిత రుణం రూపంలో కేంద్రం ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు విడుదల చేస్తుంది. ఇందులో భాగంగా రామప్ప రీజియన్ సస్టెయినబుల్ టూరిజం సర్క్యూట్ ప్రాజెక్టుకు రూ.73.74 కోట్లు, సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు రూ.68.10 కోట్లు కలిపి రూ.141.84 కోట్లను కేంద్రం రాష్ట్రానికి కేటాయించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని గండికోటకు రూ.77.91 కోట్లు, అఖండ గోదావరి, రాజమహేంద్రవరం ప్రాజెక్టుకు రూ.94.44 కోట్లు కేటాయించింది. కాగా, సద్వేశ్ దర్శన్, ప్రసాద్, స్వదేశ్ దర్శన్ 2.0 తదితర పథకాల కింద రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను కేంద్రం అభివృద్ధి చేసిందని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### గడ్కరీతో డీకే అరుణ భేటీ..

తన పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని రహదారులను ఇతర మార్గాలతో అనుసంధానించాలని, విస్తరణ పనులు చేపట్టాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కోరారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంత్రితో ఆమె భేటీ అయ్యారు. రహదారుల అభివృద్ధికి సంబంధించి వినతి పత్రాలు అందించారు. కల్వకుర్తి-కరివెన(ఎన్‌హెచ్-167కే) జాతీయ రహదారిని అభివృద్ధి చేయాలని, దీనిలో భాగంగా సోమశిల వద్ద కృష్ణా నదిపై వంతెన నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

# ఒక్కసారైనా 'జై తెలంగాణ' అన్నారా?

అమరవీరులకు నివాళి అర్పించిన దాఖలా లేదు..
తెలంగాణ కోసం పదవికి రాజీనామా చేయలే..
ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టారు
'దీక్షా దివస్‌లో' రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్



**సిద్దిపేట, నవంబర్ 29:** నాడు తెలంగాణ కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరితే ఇప్పటి సీఎం రేవంత్‌రెడ్డిని కోరగా, ఆయన ముఖం చాటేశారని, టీడీపీ చెప్పినట్లే విన్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గుర్తుచేశారు. సీఎం పదవి చేపట్టాక ఆయన ఒక్కసభలోనైనా 'జై తెలంగాణ' అని నినదించలేదని, కనీసం తెలంగాణ అమరవీరులకు నివాళి అర్పించిన దాఖలాలు సైతం లేవని స్పష్టం చేశారు. సిద్దిపేటలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'దీక్షా దివస్'లో ఆయన మాట్లాడారు. నాడు తెలంగాణ ఉద్యమం చేస్తున్న వారిపై తుపాకీ పెట్టించిన రేవంత్‌రెడ్డిపై ఎప్పటికీ మరకపోదన్నారు. స్వరాష్ట్రం కోసం నాడు శాఖ లేకుండా కేసీఆర్ ఆరు నెలలు మంత్రి పదవిలో కొనసాగారని, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గడ్డిపోచల్లాగా పదవులను వదులుకున్నారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది రెండు నాల్కల పాలన అని విమర్శించారు. తమ పోరాట ఫలితంగానే లగచర్లలో భూసేకరణపై సీఎం వెనక్కి తగ్గారని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దీక్షా స్ఫూర్తితో మళ్లీ బీఆర్ఎస్ మరో ఉద్యమం చేయాల్సి ఉందన్నారు. ప్రాణాలకు తెగించి కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామని, స్వరాష్ట్రం వచ్చిన తర్వాత కొందరు బీఆర్ఎస్‌లో చేరి, పందికొక్కులాగ తిని.. అధికారం కోల్పోగానే వెళ్లిపోయారని ధ్వజమెత్తారు. 1956లోనే హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రాలో విలీనం చేయొద్దని, నాటి పెద్దలు గళమెత్తారని గుర్తుచేశారు. కాంగ్రెస్, టీడీపీ తెలంగాణకు అనుకూలమని తీర్మానాలు చేసి, అవసరం తీరాక మాట మార్చాయన్నారు. 16 ఏళ్ల క్రితం కేసీఆర్ సిద్దిపేటలో దీక్ష చేపడితే గొర్రెల మందపై తోడేళ్లు పడ్డట్టు పోలీసులు ఉద్యమకారులపై విరుచుకుపడి అరెస్టు చేశారని వాపోయారు. రాజకీ య ప్రక్రియ విఫలం కావడంతోనే కేసీఆర్ అహింసామార్గంలో నిరహార దీక్ష చేపట్టారని స్పష్టం చేశారు. 2009 డిసెంబర్ 9న కేంద్రం తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటించి, తర్వాత ప్రకటనను వాపస్ తీసుకున్నదని గుర్తుచేశారు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ రచించిన పుస్తకంలో ప్రత్యేకంగా కేసీఆర్ నిబద్ధత గురించి ప్రస్తావించారన్నారు. హరీశ్‌రావు తొలుత పార్టీ జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డితో కలిసి ప్రశాంత్‌నగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి, రంగాదాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.

# వారికే ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యం: సీఎం

(మొదటి పేజీ తరువాయి)

గృహ నిర్మాణ శాఖ బలోపేతం చేస్తామని.. లబ్ధిదారు ఆసక్తి చూపితే అదనపు గదుల నిర్మాణానికి అనుమతి ఇస్తామని సీఎం తెలిపారు. "ఇళ్ల విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయ డంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించు కోవాలి. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్‌లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలి. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలి. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి" అని అధికారులను సీఎం ఆదేశించారు.





# ఘనంగా బిఆర్ఎస్ దీక్ష దివాస్ కార్యక్రమం

## పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బి. ఆర్.ఎస్ నాయకులు.

వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 29 మేడిపల్లి : ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం కేసీఆర్ స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజు ఉద్యమ క్షణాలతో తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదాం..మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలలో భారత రాష్ట్ర సమితి పిలువు మేరకు మేడ్చల్ జిల్లా దుండిగల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ స్వామి గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంబీపూర్ రాజు అధ్యక్షతన దీక్షా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించినందునే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పదేండ్లపాటు ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ఆదర్శంగా తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భంగా ఉద్యమ క్షణాలను నెమరేసుకొని మరోమారు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదామని పిలుపిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చామకుర మల్లారెడ్డి,కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు,బండారి లక్ష్మారెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొత్త రవి గౌడ్, నందికంటి శ్రీధర్,జహంగీర్ పాషా, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్ కొల్తూరిమహేష్, నాయకులు లేతకుల రఘుపతి రెడ్డి, పీర్జాదిగూడ ప్రధానకార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల,ప్రభు,సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం లాంటిది

### ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రమీల 60వేలు,

గోవింద్ కుమార్ 20 వేలు, సంపత్ కుమార్ 35వేలు, స్వర్ణాకర్ రెడ్డి 29వేలు, ప్రదీప్ కుమార్ 35,వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాచారం మహంకాళి దేవస్థానం ఛైర్మెన్ కృష్ణ రెడ్డి,ఈగ ఆంజనేయులు,నాచారం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ ,లూకాస్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,నవీన్ యాదవ్ ,అన్నపు రెడ్డి కృష్ణ రెడ్డి ,బ్రహ్మ చారి ,మధు బాబు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలిసిన ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి

### రూ.101 కోట్లతో చేపట్టనున్న ఎస్.ఎన్.డి.పి. పనుల ప్రారంభోత్సవంపై చర్చా



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- జిహెచ్ఎంసి కమిషనర్ గా ఇటీవల పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టిన ఇలంబర్తిని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో నాలాల అభివృద్ధి కోసం ఎస్ ఎన్ డీ పీ కింద ఉప్పల్ లో వాన నీటి డ్రైన్ నిర్మాణాలు1) చర్లపల్లి డివిజన్ లో ఈసీ నగర్ నుండి రాంపల్లి చెరువు వరకు 37.07కోట్లు,2) నాచారం పెద్ద చెరువు నుండి ఉప్పల్ నల్ల చెరువు వరకు 22.38కోట్లు,3) రామంతాపూర్ నుండి ఓయూ వరకు 12.61కోట్లు,4) కాప్రాలో వీఐపీ గోడౌన్ నుండి సాకేత్ ఏకలవ్య నగర్ వరకు 29.46కోట్లు ఇటీవల మంజూరైన రూ.101 కోట్ల పనుల ప్రారంభోత్సవం గురించి చర్చించారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం చేయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీంతో పాటు నియోజకవర్గానికి సంబంధించిన ఇతర పలు అభివృద్ధి పనులు, వాటికి కావాల్సిన నిధుల కేటాయింపు, తదితర అంశాలపై కమిషనర్ తో చర్చించారు. పరమేశ్వర్ రెడ్డితో పాటు లింగోజిగూడ కార్పొరేటర్ దర్పెల్లి రాజశేఖరరెడ్డి కూడా ఉన్నారు.

# బోడుప్పల్ 1వ డివిజన్లో అక్రమ నిర్మాణాల జోరు!

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి జంకుతున్న అధికారులు.**

**రెసిడెన్షియల్ అనుమతితో కమర్షియల్ నిర్మాణం.**

**అనుమతి తీసుకున్న ప్లాన్ ఒకటి... నిర్మించేది మరొకటి.**

**అధికారుల అండదండలతో షెడ్ నిర్మాణదారుని బరితెగింపు**

**లంచాలే పరమ అవధిగా టౌన్ ప్లానింగ్ అధికారులు డ్యూటీ చేస్తున్నారా**

**నోటీసులు ఇచ్చి కూల్చివేయని అవినీతి అధికారులు**

**మున్సిపల్ ఆదాయానికి కోట్లలో గండి పడుతున్న సోద్యం చూస్తున్న అధికారులు..!**



వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 29 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది డ్యూటీ చేయడంలో పూర్తిగా విఫలం చెందారని స్థానిక ప్రజల ఆరోపణలు చేస్తున్నారు.ప్రభుత్వం నుండి లక్షల జీతాలు తీసుకుంటూ ప్రభుత్వానికే నష్టం తెస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా మారింది.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనకాడుతున్నారు. అవినీతి అక్రమాలే తమ డ్యూటీ అన్నట్లుగా టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది విధులు నిర్వహించడం పై స్థానికులు మండిపడుతున్నారు.

**మాత అరవింద కాలనీలో ప్రజా ప్రతినిధి అనుచరుడి అండతో...? అనుమతికి మించి అక్రమ నిర్మాణం..**

మాత అరవింద కాలనీలో అక్రమ అంతస్తులతో నిర్మించిన ఇండ్లకు నోటీసులు పూర్తిచేసి ఇప్పటివరకు కూల్చకపోవడం టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకో లేదంటే ఏ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది అక్రమ నిర్మాణదారులతో ఏకమై మున్సిపల్ కార్పొరేషన్ కి కోట్ల ఆదాయాన్ని గండి కొడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.క్రాంతి కాలనీలో ప్రజా ప్రతినిధి బంధువు అండతో? రెసిడెన్షియల్ అనుమతితో కమర్షియల్ షెడ్ నిర్మాణం ప్రజా ప్రతినిధి బంధువు అండతో క్రాంతి కాలనీలో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం జరుగుతున్న ఇప్పటివరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అక్రమ నిర్మాణదారునికి ప్రజా ప్రతినిధి బంధువు అండగా ఉండడంతో పూర్తిగా సహాయ సహకారాలు అందజేస్తున్నారని ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేస్తున్నారని తక్షణమే షెడ్డు నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు,స్థానిక ప్రజా ప్రతినిధి డిమాండ్ చేస్తున్నారు.



## కెసిఆర్ ద్వారానే తెలంగాణ సాధ్యం: మాగంటి గోపీనాథ్



జూబ్లీహిల్స్ 29 నవంబర్ (వాయిస్ టుడే) తెలంగాణ దీక్షా దివస్ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లోని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు... తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పోరాటం ద్వారానే సాధ్యమైందని ఎమ్మెల్యే గోపీనాథ్ చెప్పారు.. ర్యాలీగా బయలుదేరి ఎల్ బి ప్రసాద్ హాస్పిటల్ వద్ద రోగులకు పండ్లు పంపిణీ చేసి తెలంగాణ భవన్ కి బయలుదేరారు.. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ టిఆర్ఎస్ మాజీ స్పీకర్ మధుసూదనా చారి.. మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్...వెంగళరావు నగర్ యూసఫ్ గూడా కార్పొరేటర్లు దేదీప్య. రాజ్ కుమార్ పటేల్.. టిఆర్ఎస్ నాయకులు లియాకత్ అలీ. సంజీవ..గని అప్పు ఖాన్. ఐలపాక నర్సింగ్ దాస్. కృష్ణమోహన్. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ హౌస్ అరెస్ట్

హైదారాబాద్ :- నవంబర్ 29బీ( వాయిస్ టూ డే): మాసాబ్ ట్యాంక్‌లో గురుకుల విద్యార్థుల సమస్యలపై బీజేపీ ఎస్సీ, ఎస్టీ, ఓబిసి మోర్చా నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్తున్న హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ను నారాయణగూడ పోలీసులు ముందస్తు గృహ నిర్బంధం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుక వినిపించడాన్ని అడ్డుకోవడం దారుణం అని ప్రజాస్వామ్యంపై దాడి చేసేలా ఉందని అన్నారు. నిరసనలు తెలపడం ప్రజాస్వామ్య హక్కు అని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తేవడంలో బి.జె.పీ. కీలక పాత్ర పోషిస్తుందన్నరు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు మరియు ప్రజలతో నిలబడేందుకు మా పోరాటం కొనసాగుతుందిని కేశబోయిన శ్రీధర్ అన్నారు.



## అభివృద్ధి పనుల నిధుల కొరకై జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ డివిజన్లో పలు అభివృద్ధి పనులకై అలాగే పెండింగ్ లో పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు కొరకై శుక్రవారంరోజు రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి వారికి డివిజన్లోని పలు అభివృద్ధి పనుల కొరకు పెండింగ్ లో ఉన్న పనుల కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా జోనల్ కమిషనర్ను కోరినట్లు ఆమె పేర్కొన్నారు.

## అవామ్ కలెక్షన్ బట్టల షాప్ ప్రారంభించిన మమాన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధ్యక్షులు మౌలానా మహమ్మద్ ముస్తఫా షరీఫ్

జూబ్లీహిల్స్ 29 నవంబర్ (వాయిస్ టుడే ) రహమత్ నగర్ డివిజన్ హెచ్ఎఫ్ నగర్ ఫేస్ టు లోని అవామ్ కలెక్షన్ పేరుపై దుకాణం ప్రారంభించిన మౌలానా మహమ్మద్ ముస్తఫా షరీఫ్ చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో మస్జిద్ సైదా ఫాతిమా ఇమామ్ మౌలానా అబ్దుల్ హాయ్.. మస్జిద్ సదర్. బస్తీ నేతలు గని. జాఫర్. బోరబండ పీస్ కమిటీ అధ్యక్షుడు షేక్ నయీమ్ పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





## సృజనాత్మకత, ఇంజనీరింగ్ నైపుణ్యాల ప్రదర్శన

### గీతంలో విజయవంతంగా ఇంజనీరింగ్ తొలి ఏడాది విద్యార్థుల ప్రాజెక్టు ఎక్స్ పో

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఇంజనీరింగ్ తొలి ఏడాది విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న అసాధారణ సృజనాత్మకత, ఇంజనీరింగ్ నైపుణ్యాలను వెలితీసేలా శుక్రవారం 'ప్రాజెక్టు ఎక్స్ పో'ను నిర్వహించారు. టెక్నాలజీ ఎక్స్ ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ (టీపీఈ) లాబొరేటరీలో ఏర్పాటు చేసిన ఈ ఒకరోజు పోటీలో దాదాపు పది సాంకేతిక బృందాలు తమ వినూత్న ప్రతిభను ప్రదర్శించాయి. కాయిన్ ఆధారిత మొబైల్ ఛార్జింగ్ పరికరం (అంటే మనవద్ద ఛార్జర్ లేకపోయినా బజారులో కాయిన్ వేసి ఛార్జింగ్ చేసుకునేలా), వేలిముద్ర ఆధారిత ఓటింగ్ యంత్రం (అంటే దొంగ ఓట్లు, రిగ్గింగ్ లకు మంగళం పాడేలా), మోపింగ్ రోబోట్, లైన్ ఫాలోయింగ్ రోబోట్, లైట్ సీకింగ్ రోబోట్, స్మార్ట్ బ్లైండ్ స్టిక్, రోబోటిక్ ఆర్మ్, పొగను గుర్తించే పరికరం, ఆటోమేటెడ్ వాక్యూమ్ క్లీనర్ వంటి ప్రాజెక్టులను తొలి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శించారు.

గీతం పూర్వ విద్యార్థి, జీరో మొబైల్ వ్యవస్థాపకుడు విజయ్, ఆయన సహ వ్యవస్థాపకులు మరో ఇద్దరితో కలిసి ఈ ప్రదర్శనలో ఉంచిన పదింటిలో మూడు ప్రాజెక్టులను విజేతలుగా ఎంపిక చేశారు. 'అత్యాధునిక ల్యాబ్ లను నెలకొల్పి విద్యార్థులకు అభ్యాసంతో కూడిన విద్యను గీతం అందించడమే గాక, వారిలో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడం గర్వకారణమని' విజయ్ వ్యాఖ్యానించారు. విద్యార్థులను ఆవిష్కరణల వైపు పురిగొల్పడం గీతం నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ప్రొఫెసర్ పున్నా ఈశ్వరయ్య మాట్లాడుతూ, 'టీపీఈ ల్యాబ్ లక్ష్యం విద్యార్థి కెరీర్ ప్రారంభ దశలోనే సాంకేతిక అంశాలను పరిచయం చేయడం. ఉత్పత్తులను సాధించడానికి తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ప్రేరేపిస్తున్నాం. వారు ఒక కాన్సెప్ట్ తో ముందుకొచ్చి, దాని కార్యాచరణను ప్రదర్శించడానికి ఉత్పత్తిని రూపొందించాలి' అని వివరించారు. ముగ్గురు న్యాయ నిర్ణేతలతో కూడిన వ్యవస్థాపకుల ప్యానెల్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలలో వారు సమకూర్చుకున్న అనుభవంతో ప్రతి ప్రదర్శనను నిశితంగా పరిశీలించి, వాటిని మెరుగుపరచడానికి తగిన సూచనలు, సలహాలను అందజేశారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసి, వారు మరిన్ని ప్రాజెక్టులు చేపట్టేలా ప్రోత్సహించారు.




## మూడు దశాబ్దాల క్రితం కొన్న ప్లాట్లు ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరితో ముంపు ప్రాంతాలుగా మారిపోయాయి

ప్రపంచంలో ఓ వింత అమీన్ పూర్ లో జరిగిందని అమీన్ పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్లాట్లు తమకు ఇవ్వాలని పటాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల JAC చైర్మన్ చిరునామా సత్యనారాయణ ఆధ్వర్యంలో 30 రోజులు తలపెట్టిన దీక్షలు 20వ రోజుకు చేరాయి. ఈ నిరసన దీక్ష శిబిరంలో అమీన్ పూర్ పెద్ద చెరువు ముంపు భాదితుల జేఏసీ ఛైర్మన్ చిరునామా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా చిరునామా సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ఓ వింత సంఘటన అమీన్ పూర్ లో జరిగిందని, 93 ఎకరాల



పెద్దచెరువు విస్తీర్ణం 450 ఎకరాలకు నీటితో విస్తరించిందని, శ్రీ వాణి నగర్, దర్శన్ నగర్, వినాయక నగర్, రాజరాజేశ్వరి నగర్, సుబ్రహ్మణ్యం నగర్, అయ్యప్ప నగర్, అరుణ గిరి ఎంక్లేవే, ఆంజనేయ నగర్ తదితరులు కాలనీలు ప్లాట్స్ నీటిలో మునిగిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు, ఇరిగేషన్ అధికారుల ధనం దాహానికి పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన ప్లాట్లు చెరువులో సమాదయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత పదిహేను రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పెద్ద చెరువు పరిశీలించి ముంపు భాదితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇరిగేషన్ అధికారులు మాత్రం సరి అయిన విధంగా స్పందించడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి స్పందించి న్యాయం చేయాలని అమీన్ పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ చైర్మన్ చిరునామా సత్యనారాయణ డిమాండ్ చేశారు. దీక్షా శిబిరంలో టీవీ రావు, సుబ్బారావు, పుండరి కాక్ష శర్మ, రంగరాజు, సత్యనారాయణ రాజు, విజయ్ కుమార్ రెడ్డి, సాయిబాబు తదితులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితోనే పటాన్చెరు ప్రభుత్వాసుపత్రికి జాతీయ అవార్డు

**పేదోడి పెద్దాసుపత్రి అభివృద్ధికి మరింత కృషి**

**శరవేగంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు**

**వైద్యులు, వైద్య సిబ్బందికి ఘన సన్మానం**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్చెరు నియోజకవర్గ కేంద్రంలోని టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి ఉత్తమ సేవలు విభాగంలో జాతీయ స్థాయిలో ఏడవ స్థాయి అవార్డు రావడం సమిష్టి కృషి మూలంగానే సాధ్యమైందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ సెంట్రల్ క్వాలిటీ సూపర్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ సమీక్షలో మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో 7వ స్థానం సాధించిన సందర్భంగా.. శుక్రవారం ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అవార్డు రావడానికి కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో. ఏరియా ఆసుపత్రికి జీవోని మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. 2012లో ఆసుపత్రి



ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజలందరి మన్నల్ని పొందుతోందని తెలిపారు. గత దశాబ్ది కాలంలో ఆసుపత్రికి అవసరమైన ఆక్సిజన్ ప్లాంట్లు, ఆపరేషన్ థియేటర్లు , జనరేటర్లను ఏర్పాటు చేయడంతో పాటు సిఎస్సార్ నిధులతో వివిధ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు.

మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో ఏడవ స్థానం దక్కడం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి గర్వకారణమని ఎంఎల్ఏ జిఎంఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని అవార్డులు సాధించాలని అభిలాషించారు. ఆసుపత్రి అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు. 350 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పటాన్చెరులో చేపడుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అతి త్వరలో ప్రారంభించేందుకు సలహాలు చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవ అందిస్తున్న పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రజలందరూ సద్వినియం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా వైద్యాధికారి గాయత్రీ, డిసిహెచ్ఎస్ అధికారి సంగారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, విజయభాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దశరథ రెడ్డి, ఎంపీడీవో యాదగిరి, ఎమ్మార్వో రంగారావు, కంకర సీనయ్య, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, ఆస్పత్రి సూపరింటెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఎంవో ప్రవీణ, ఆస్పత్రి మాజీ సూపరింటెండెంట్ వసుందర, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి, అఫ్జల్, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు పండుగకు హాజరైన ఉప్పరగూడ సొసైటీ రైతులు



ఇబ్రహీంపట్నం: నవంబర్ 29 వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావొస్తున్న సందర్భంగా వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో రాష్ట్రంలో రైతుల పండుగ నిర్వహిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, శెరిగూడలోని ఉప్పరగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ యేదుల్ల పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ లో జరిగిన రైతు పండుగ మహాసభకు సహకార సొసైటీ రైతులతో కలిసి బస్సులో బయలుదేరి రైతు పండుగ సభలో హాజరు కావడం జరిగింది. రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం. రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అని, రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కంబాలపల్లి రాజశేఖర్ రెడ్డి, జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, సహకార బ్యాంక్ సీఈవో బోసుపల్లి గణేష్ రైతులు పాల్గొన్నారు.

## షిర్డీసాయి కాలనీలో శ్రీ అయ్యప్ప స్వామి 7వ మహా పడిపూజ మహొూత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని షిర్డీసాయి కాలనీలో కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి 7వ మహా పడిపూజ మహొూత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు పార్టీ నాయకులు వివిధ గ్రామాల స్వాములు గురు స్వాములు సన్నిధన స్వాములు పాల్గొన్నారు.






## రైతు సంతోషంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

**రైతన్న కుటుంబనికి అండగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం**

**రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ ఖాయం**

**సంక్రాంతికి రెండు పంటల రైతు భరోసా ఖాయం**

ఇబ్రహీంపట్నం: నవంబర్ 29 వాయిస్ టుడే: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధ్వర్యంలో రైతులంతా సంతోషంగా ఉన్నారని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. బాటసింగారం పరిధిలోని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న రైతు పండుగపై పాలకవర్గం సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులకు రుణమాఫీ చేసి రైతుల కళ్లలో సంతోషాన్ని చూపించిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. మిగతా రైతులకు కూడ రుణమాఫీ జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వరి దిగుబడిలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని రైతులు పండించిన సన్నాలకు రూ 500 రూపాయలు బోనస్ ఇచ్చిన చరిత్ర మన ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.రైతులంతా సంబరాల్లో ఉన్నారని అన్నారు. కొహెడ ప్రాంతంలో దాదాపు 2000 కోట్ల రూపాయలతో మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సహకారంతో సమీకృత మార్కెట్ నిర్మాణం పనులు తుది దశలో ఉన్నాయని త్వరలో శంకుస్థాపన ఉంటుదని అన్నారు. సంక్రాంతిలోపు ఎకరానికి రైతు భరోసా రెండు పంటలకు కలిపి అందిస్తామని అన్నారు. రైతుల పట్ల ఇంత ప్రేమ చూపించి రైతును రాజు చేస్తూంటే ప్రతిపక్షాలు బురద రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు ఎటువంటి రుణమాఫీ చేయకుండా రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వకుండా రైతును మోసం చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది అన్నారు. నేడు నవంబర్ 30 శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు సదస్సులో లక్షలాది రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# డిసెంబర్ 10న ఇబ్రహీంపట్నంలో మాదిగల మహాసభ

**మాదిగల మహాసభను విజయవంతం చేయాలి**

**మాదిగ మహాసభకు మాదిగలకు జేఏసీ పిలుపు**

**సుప్రీంకోర్టు తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి**



ఇబ్రహీంపట్నం: నవంబర్ 29 వాయిస్ టుడే: డిసెంబర్ 10న ఇబ్రహీంపట్నంలో జరిగే మాదిగల మహాసభకు తరలిరావాలని మాదిగలకు పిలుపునిచ్చిన"మాదిగ జేఏసీ". శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి గార్డెన్ లో మాదిగ జేఏసీ నాయకులు కొండ్రు ప్రవీణ్ అధ్యక్షతన మాదిగల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. డిసెంబర్ 10న మాదిగల మహాసభను ఇబ్రహీంపట్నం వేదికగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా గౌరవ మందకృష్ణ మాదిగ, మరియు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం మాదిగ పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు వారికి జరుగుతున్న అన్యాయంపై ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి, ఉద్యమంలో ఎంతోమంది మాదిగలు అమరులు కావడం జరిగింది. అంతిమంగా మాదిగల న్యాయమైన డిమాండ్ ను సుప్రీంకోర్టు గౌరవిస్తూ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేసి మాదిగలకు ఉద్యోగాల్లో అన్యాయం జరగకుండా చూడాలని, 30 సంవత్సరాలుగా చేసిన మాదిగల న్యాయమైన ఉద్యమ పోరాటాన్ని గౌరవిస్తూ అన్ని పార్టీలు మద్దతుగా నిలిచాయని ఆ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని తక్షణమే వర్గీకరణను తెలంగాణలో అమలు చేసి భవిష్యత్తులో నిర్వహించే అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లో మరియు ఇప్పుడు జరగబోయే ఉద్యోగాల భర్తీలో మాదిగలకు, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మాదిగలు అత్యధికంగా ఉన్న ప్రాంతం ఈ మాదిగలే అనేక సామాజిక ఉద్యమాల్లో ముందు వరుసలో ఉండి ఎన్నో న్యాయపోరాటాలకు సైతం నాయకత్వం వహించారు. కనుక వర్గీకరణ అనే అంశం న్యాయమైన డిమాండ్ కావున డిసెంబర్ 10న జరిగే మాదిగల మహాసభకు విద్యార్థులు నిరుద్యోగులు మేధావులు గ్రామ గ్రామాన ఉన్నటువంటి ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ఉద్యమంలో సామాజిక బాధ్యతగా అండగా నిలబడిన ప్రతి ఒక్కరూ మరియు సామాజిక కార్యకర్తలు ఇబ్రహీంపట్నంలో ఉన్నటువంటి అంబేద్కర్ వాదులంతా రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ యొక్క సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని మాదిగల జెఎసి తరఫున పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు బోసుపల్లి ప్రతాప్ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, నకరికంటి పరమేష్, అరుంధతియ బంధుసేవ మండలి ప్రధాన కార్యదర్శి, రావు గళ్ళ బాబు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు, నరసింహ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, కొంంద్రు పురుషోత్తం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, బండి మీద కృష్ణ మాజీ సర్పంచ్, పంది మహేందర్, కాళ్ల పాండు ఎమ్మేస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్, మంకాల దాసు, మస్కు నరసింహ, బోసు పల్లి వీరేష్, మంద సురేష్, సిద్దాపురం శ్రీకాంత్, పంది సతీష్, గ్యార జగన్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివస్‌తో గులాబీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు

**- కాంగ్రెస్ మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు....**

**- ఏడాదిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ప్లాప్!?**



కూకట్‌పల్లి, నవంబర్ 29(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎందరో నాయకులు ఉద్యమాలు చేసిన ఉద్యమం కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం దీక్ష దివస్ సందర్భంగా మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు జిల్లా ఇంచార్జ్ స్వామి గౌడ్ హాజరయ్యారు. ప్రతి నియోజకవర్గం నుండి గులాబీ శ్రేణులు భారీగా తరలి రావడంతో కార్యకర్తలకు నాయకులకు నూతన ఉత్తేజం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు నేను ఎప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేపట్టలేదని ఎమ్మెల్యేగా గెలిచాక ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అసెంబ్లీలో ఒక బాధ్యతగా కేసీఆర్ మాట్లాడిన మాటలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలోనే అగ్రగామిగా నిలుపుకుంటూ రాష్ట్రానికి కావలసిన సంక్షేమ పథకాలు చేయాల్సిన అభివృద్ధి పనులను చేపట్టి జరిపించి దేశంలోనే అగ్రగామిగా నిలిచిన నేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అభివృద్ధిని చరిత్రలో ఏ నాయకుడు చేయలేడని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెడుతున్ని అభివృద్ధి పక్కతోవ పట్టించి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇవ్వకుండా చేస్తున్న మాయమాటలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఎమ్మెల్యేగా తాను నిలబడతానని ప్రతి ఒక్కరూ కష్టపడి మరోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చేసుకునే వరకు పోరాడుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేకానంద, మాజీమంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు రాజశేఖరరెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంబీపూర్ రాజు, స్వామి గౌడ్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. దీక్ష - దివస్ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు నాయకత్వంలో నియోజకవర్గం లోని అన్ని డివిజన్ల ను%శీ%డి కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, మహిళలు నాయకులు, కార్యకర్తలు అందరు భారీగా తరళి వచ్చి దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతం చేశారు.

## ఓయులో ఘనంగా దీక్షా దివస్

సికింద్రాబాద్, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజని, కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అంటూ కెసిఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్షకు దిగి రాష్ట్ర సాధనలో కీలకమైన రోజనీ, తెలంగాణ గతిని మార్చిన రోజు దీక్ష దివస్ అని బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు ఆధ్వర్యంలో దీక్షా దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడిన మహా నాయకుడు కేసీఆర్ అని, ప్రపంచంలో ఒక ఉద్యమాన్ని గాంధీ, నెల్సన్ మండేలా తర్వాత అంత శాంతి యుతంగా ఉద్యమాన్ని ఎలా నడిపించా లో తెలియజేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొట్ల స్వామి,కడారి స్వామి, కోతి విజయ్,శిగ వెంకటేష్, బూరుగు నవీన్, గాధరాజు చందు, కిరణ్ గౌడ్,పెద్దమ్మ రమేష్, క్రాంతి, మధు, జంగయ్య, రాజేష్ నాయక్, మిథున్, జీడి అనిల్, కొంపెల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.






## ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌ను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు

### ఓయూ రీసెర్చ్ స్కాలర్ అలెగ్జాండర్

సికింద్రాబాద్, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని, ఓయూ రీసెర్చ్ స్కాలర్ అలెగ్జాండర్ అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై టీపీసీసీ అధికార ప్రతినిధి మానవతరాయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ఆర్ట్స్ కళాశాల వద్ద అలెగ్జాండర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి గురుకుల పాఠశాలల సంఖ్య ను పెంచి ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా ఉంటూ, గురుకుల విద్యార్థులను ఎవరెస్ట్ శిఖరాన్ని సైతం అధిరోహించేందుకు అండగా ఉండి, తెలంగాణ గురుకుల పాఠశాలకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అని కొనియాడారు. రాష్ట్రంలో గురుకులను బలోపేతం చేసి విద్యార్థులకు సరియైన విద్య ను అందేలా చేసారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో అమ్ముడు పోయే కొందరు వ్యక్తులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను విమర్శించడం సరికాదని, వెంటనే వారు చేసిన విమర్శలను వెనక్కి తీసుకోవాలని లేనియెడల గురుకులా లలో విద్యను అభ్యసించిన విద్యార్థులే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం సునీల్, నవీన్ మొగిలిపాక,అందె అజయ్, సురేష్,రామచంద్ర, భాస్కర్, మధు, రాజేష్,భూపాల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి నియోజకవర్గంలోని నాలాల అభివృద్ధితోపాటు రిటైనింగ్ వాల్ నిర్మించాలి

### జోనల్ కమిషనర్‌కు బండి రమేష్ వినతి

కూకట్‌పల్లి, నవంబర్ 29(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శుక్రవారం మూసాపేట్ లోని మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని జరుగుతున్న పలు అభివృద్ధి పనుల సమస్యలపై ఇరువురు సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా సున్నం చెరువు నుండి కాముని చెరువు వరకు ఉన్న నాలాను వెడల్పు చేసి రాజీవ్ నగర్, సఫ్దర్ నగర్ తదితర బస్తీలను ముంపు నుండి రక్షించాలని, బాలానగర్ నాలా రిటైనింగ్ వాల్ నిర్మించాలని రమేష్ జోనల్ కమిషనర్ కు సూచించారు. అదేవిధంగా బోయినపల్లి చెరువును సుందరీకరించాలని కైతలాపూర్ వద్ద రెయిన్బో విస్టా వరకు రహదారిని వెడల్పు చేయాలని హౌసింగ్ బోర్డ్ లోని వన్ సిటీ వద్ద వరద నీటి కాలువ ఏర్పాటు, తొమ్మిదో ఫేసులో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ రమ్య గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని రమేష్ సూచించారు నియోజకవర్గం లోని ఆయా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ విషయంపై జోనల్ కమిషనర్ చౌహాన్ సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు.



## విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓయూను విజిట్ చేయాలి

### జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ

సికింద్రాబాద్, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓయూ ను విజిట్ చేయాలని జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ నాయకులు విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ సమస్యలపై శుక్రవారం జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్శిటీ ఆర్ట్స్ కాలేజ్ నుండి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, స్టేట్ గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి లు మాట్లాడుతూ... ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల మాదిరిగా ఓయూ లో మెస్ డిపాజిట్ల రూపంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, దీని వల్ల విద్యార్థులు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. ఓయూ విద్యార్థులకు ఉచిత మెస్ వసతి కల్పించాల్సిన అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు గుర్తించాలని కోరారు. యూనివర్సిటీ విద్యార్థుల ప్రత్యేక విద్యా అవసరాల దృష్ట్యా ఓయూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ ఫెలోషిప్ పథకం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఓయూ లో విద్యార్థుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ ప్రవేశపెట్టాలన్నారు. గత 13 ఏండ్లుగా ఉస్మానియా యూనివర్సిటీ లో టీచింగ్ పోస్టులు భర్తీ చేయలేదని దీనివలన విద్యార్థులకు అకడమిక్స్ లో నష్టం జరుగుతుందన్నారు. తక్షణమే ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి ,విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఓయూ స్టూడెంట్స్ రూపొందించిన స్టూడెంట్ ఎజెండా పై తక్షణమే అసెంబ్లీలో చర్చించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ గ్రేటర్ హైద్రాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.అంజి ఓయూ నాయకులు సంతోష్, క్రాంతి, తిరుపతి,పవన్, సాయి కుమార్, రంజిత్,భువన, శ్రావణి, తిరుమలి, ప్రశాంత్, విజయ్, బాలకృష్ణ, కార్తీక్ రెడ్డి, నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## గొరిగే నర్సింహా కురుమకు శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి

సికింద్రాబాద్/మేడిపల్లి, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): కురుమ యువచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగే నర్సింహా కురుమ నూతన వాహనం ప్రారంభోత్సవం సందర్బంగా శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ కవిడె పోచయ్య. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... "గొరిగే నర్సింహా కురుమ సమాజానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయం. వారి సేవలు మరింత విస్తృతమై, భవిష్యత్‌లో వారు ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని ఆశిస్తున్నామని అన్నారు. నర్సింహా కురుమ కి వ్యక్తిగత జీవితంలో, సమాజ సేవలో మరిన్ని విజయాలు కలగాలని కోరుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిందం భాస్కర్, జోగు సోమయ్య, కెమిడి సత్యనారాయణ, కంది రాము, నరిగే రమేష్, నోముల మల్లేష్, కెమిడి విరేశ్, చిందం రాజు, మేడ బాపురాజు, నిలుగొండ వెంకటేష్ గౌడ్, కడకంచి కిరణ్, కర్రె వెంకటేష్, కుండీ సతీష్, మిరియాల సాయిపాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 లక్షల వ్యయంతో అదనపు గదుల నిర్మాణం

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, నవంబర్ 29(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేల్స్ ఫోర్స్ మల్టీ నేషనల్ కంపెనీ వారి సౌజన్యంతో సీఎస్ఆర్ ఫండ్స్ రూ.10(పది లక్షల రూపాయలతో) నిర్మించిన అదనపు తరగతి గదిని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సేల్స్ ఫోర్స్ మల్టీ నేషనల్ కంపెనీ వారు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు సామజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. సమాజం కోసం ఏదో చేయాలనే తపన విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని గాంధీ తెలియచేసారు. సామాజిక దృక్పథంతో సమాజ సేవచేయడానికి ముందుకురావడం చాలా అభినందించ దగ్గ విషయమని, ప్రతి ఒక్కరు సెల్స్ ఫోర్స్ సంస్థ ను ఆదర్శంగా తీసుకోవాలని, ఎంతో మందికి ఆదర్శప్రాయులుగా నిలిచారని, సమాజం పట్ల సేవ చేయాలనే తపన సేవ చేయడానికి సేల్స్ ఫోర్స్ సంస్థ వారిని ఎల్లవేళలా ముందు ఉంటారని సెల్స్ ఫోర్స్ సంస్థ ను ప్రత్యేకంగా అభినదించారు. తమ ప్రాంత పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు ఏదో ఒక రూపంలో సహాయం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని గాంధీ పిలుపునిచ్చారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, విద్యార్థులు మంచిగా చదువుకుని ,పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఫోర్స్ సంస్థ ప్రతినిధులు సుదీప్ కంచెర్ల, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, చీదేళ్ల సీనియర్ డైరెక్టర్, చంద్ర సమల్ల డైరెక్టర్, పాండురంగరావు సీనియర్ మేనేజర్, స్వప్న తాటికొండ ప్రోగ్రాం మేనేజర్, భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు భగవాన్, నాయకులు సంజీవ రెడ్డి, ఎర్ర లక్ష్మయ్య, చంద్రమోహన్ సాగర్, ఎండి, ఇబ్రహీం, రవి సాగర్, నాగరాజు, గంగాధర్ సాగర్, రాములు సాగర్, వెంకటేశ్వర సాగర్ మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి జడ్సీ ఆదేశాల మేరకు రహదారి పరిశీలన

శేరిలింగంపల్లి, నవంబర్ 29(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి జోన్ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని నల్లగండ్ల హుడా లే ఔట్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు రాక్ గార్డెన్ రహదారిని పరిశీలించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం సర్కిల్ ఇంజనీర్ విభాగానికి చెందిన అధికారుల బృందం రోడ్డును పరిశీలించారు. శేరిలింగంపల్లి సర్కిల్ డీఈ విలాక్షి ఆధ్వర్యంలోని ఇంజినీరింగ్ విభాగపు అధికారులు రహదారి స్థితిగతులను అంచనా వేశారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు రోడ్డు దెబ్బతినడం, రహదారి మధ్యలో మట్టి వల్ల పడుతున్న సమస్యలను వారు సదరు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హుడా కాలనీ లే ఔట్ రహదారి 100 ఫీట్ల రోడ్డు అయినప్పటికీ, రహదారి సరిగా లేకపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలను ఇంజినీరింగ్ బృందానికి తెలిపారు. ఈ సందర్భంగా డీఈ విలాక్షి మాట్లాడుతూ రాక్ గార్డెన్ రహదారి మరమ్మత్తులపై జడ్సీ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ విలాక్షితో పాటు ఏఈ రషీద్, వర్క్ ఇన్స్ పెక్టర్ లక్ష్మణ్, నల్లగండ్ల హుడా కాలనీవాసులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుండి భాదితులకు ఎల్‌ఓసీ పత్రాలు అందజేసిన బండి రమేష్, జివిఆర్

కూకట్‌పల్లి, నవంబర్ 29(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గం బేగంపేట్ డివిజన్ లో నివాసం ఉంటున్న వెంకటేష్ రెడ్డి ఆక్సిడెంట్ కావడంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు వారి సోదరుడు అభినాశ్ రెడ్డి కూకట్ పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి నిధి నుండి వారికి రూ. 2, లక్షల 50 వేలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి సోదరుడు అభినాష్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్, లక్ష్మయ్య, సాధు ప్రతాప్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ కు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



## పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ళ కఠిన కారాగార శిక్ష విధింపు



సికింద్రాబాద్/ఎల్.బి.నగర్, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగిక దాడికి ప్రయత్నించిన సంఘటన Cr.NO 739/2016 కేసులో నిందితుడు బుష్పాక ఆంజనేయులు S/o లక్ష్మయ్య వయస్సు: 27 సం. ఎల్బీనగర్, రంగారెడ్డి జిల్లా వాసి కి పోక్సో చట్టం ప్రకారం మూడేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించబడింది. ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో U/S 354 IPC & సెక్షన్ 12 ఆఫ్ పోక్సో చట్టం, ఎల్.బి.నగర్ స్టేషన్ SC No. 613/2020, అత్యాచారం, పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి నిందితుడి ని శుక్రవారం రోజున దోషిగా నిర్ధారించి, ఈ కేసులో నిందితుడికి మూడేళ్ళ కఠిన కారాగార శిక్ష మరియు రూ.6,000/- జరిమానా విధించారు. బాధితురాలికి నష్టపరిహారం గా రూ. 100,000/- ఇవ్వాలని అందించారు. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి సునీత వాదనలు వినిపించారు.



## సోషల్ వెల్ఫేర్ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్విని

వాయిస్ టుడే తొర్రూర్ నవంబర్ 29: పాలకుర్తి మండలకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొని పాఠశాలలోని సదుపాయాల, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నానని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఏవీ వీ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు




వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 29: ఏ వి వి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా శు క్రవారం నాడు ఉదయం ప్రారంభమైన ఈ వేడుకలకు ఇంటర్మీడియట్ విద్య అధికారి డిఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్ రావడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ భుజంగారెడ్డి తమ అధ్యక్ష ఉపన్యాసంలో కళాశాల అన్ని రంగాలలో ముందడుగు వేయుటకు అధ్యాపక సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తున్నారని విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలు మేధస్సుకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రగతికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీధర్ సుమన్ బాల్యంలో తాను ఎంతో కష్టపడి గ్రంథాలయాల్లో చదువుకొని పోటీ పరీక్షలు రాసి ఒకేసారి ఐదు ఉద్యోగములు పొంది జిల్లా విద్యాధికారిగా ఎదిగిన తీరును వివరిస్తూ మీరు కూడా చదువు విషయంలో బాగా కష్టపడుతూ మీ లక్ష్యాన్ని చేరేవరకు విశ్రమించొద్దని విద్యార్థులను ఉద్బోధించారు. అనంతరం వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు డాక్టర్ శ్రీధర్ సుమన్ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ బహుమతి కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బరిపాటి గోపి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సభ్యులు పుర ప్రముఖులు అధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బందివిద్యార్థులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే తొర్రూర్ నవంబర్ 29: జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ మరియు సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర వొకేషనల్ కళాశాల నందు రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యాసరచన పోటీలు మరియు ర్యాలీ నిర్వహించి ప్రియాంబుల్, చదివించడం జరిగింది వ్యాసరచన పోటీలో విజేతలైన వారికి ముఖ్య అతిథిగా పొడగంటి యాకాంబరం,కళాశాల కరస్పాండెంట్ బొల్లికుంట అశోక్ గారు,పాల్గొని విజేతలకు మొదటి బహుమతి జి. సౌమ్య ద్వితీయ బహుమతి విశ్వజ మరియు తృతీయ బహుమతి బి.నవీన్ లకు బహుమతులను అందజేయడం జరిగింది వీరు మాట్లాడుతూ దేశ రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథంఅని అన్నారు. రాజ్యాంగం అన్ని రకాల కులమత వ్యవస్థను సమానత్వంగా చూడడంలో తోడ్పడుతుందని అన్నారు అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ గారూ మాట్లాడుతూ రాజ్యాంగం రాయడానికి అంబేద్కర్ గారు చాలా శ్రమించారని అంబేద్కర్ గారి ఆశయాలను ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయురాలు లు ,లక్ష్మీ బంజారా యువజన సంఘం అసోసియేషన్ అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతి మనిషికి సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం కల్పించాలని వారు అంబేద్కర్ గారిని కొనియాడారు.




# ప్రక్కా ప్లాన్ ప్రకారమే సినీమా మాదిరిగా వ్యాపారి కిడ్నాప్

**వ్యాపారి కిడ్నాప్ చేసిన దుండగుల అరెస్ట్**

**అందులో ఒక మహిళ ఉండడం గమనార్హం**

**తలపై తుపాకీ పెట్టి దస్తావేజులపై సంతకాలు**

**కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలింపు**

**వివరాలు వెల్లడించిన డిసిపి సునీత రెడ్డి**



ఇబ్రహీంపట్నం: నవంబర్ 29 వాయిస్ టుడే: కిడ్నాప్ కు పాల్పడిన ఐదుగురి నింధితులను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలింపు, అందులో ఒక మహిళ ఉండడం గమనార్హం. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మహేశ్వరం జోన్ డిసిపి సునీతా రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపీ కేపీవి రాజ్. డిసిపి మాట్లాడుతూ... ప్రధాన నిందితుడు ఎంబిబిఎస్ డాక్టర్, స్పోర్ట్స్ మెన్, కొరివి ధనరాజ్ ఈజీ మనీకి అలవాటు పడి ఆన్ లైన్ లో పోలీసు యూనిఫాం, పిస్తోలును కొనుగోలు చేశాడు. చెడు వ్యసనాలకు బానిసై మోసాలకు పాల్పడుతు ఓ బట్టల వ్యాపారిని కిడ్నాప్ చేసి దస్తావేజులపై ప్రధాన నిందితుడు ధనరాజ్ స్నేహితులతో కలిసి వ్యాపారిని భయభ్రాంతులకు గురిచేసీ సంతకాలు పెట్టించారని తెలిపారు. గత 23 తారీకున జరిగిన ఘటన వివరాల్లోకి వెళ్తే బట్టల వ్యాపారి రచ్చ నారాయణ ఫోన్ చేసి కారు ఇన్సూరెన్స్కు సంబంధించి అంటూ మహిళా మాట్లాడుతూ మీరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని తెలిసింది, తమకు బొంగులూరు సమీపంలో ప్లాట్లు ఉన్నాయని, మీరు కొంటారా అని చెప్పారు. మీరు ప్లాట్లు కొనాలి అంటే బొంగులూరు పరిధిలోని మెట్రో టౌన్షిప్ వెంచర్ లోకి రావాలంటూ ఫోన్లో నమో నమ్మబలికారు, వ్యాపారి ప్లాట్లు చూడడానికి మెట్రో టౌన్షిప్ వెంచర్ వద్దకు చేరుకోగానే ఒకసారిగా నిందితుడు కొరివి ధనరాజ్ అతని స్నేహితులు వ్యాపారిపై, డ్రైవర్ పై దాడి చేసి, నల్లని గుడ్డ ముఖంపై వేసి కారులో బంధించి, వాళ్లలో ఒకరు పోలీస్ యూనిఫామ్ ధరించి ఉన్న వ్యక్తి అతని తలపై పిస్తోల్ పెట్టి కోటి రూపాయలు ఇయ్యాలంటూ బెదిరింపులకు దిగగా తన వద్ద అంత డబ్బు లేదని చెప్పడంతో దస్తావేజులపై అతని సంతకాలు వేలిముద్రలు తీసుకున్నారు. ఆ తర్వాత వాళ్లను కొంగరకలాన్ ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతంలో వ్యాపారి సత్యనారాయణను వదిలి వెళ్లడం జరిగిందన్నారు. ఏసిపి కెపివి రాజు ఆధ్వర్యంలో ఆదిభట్ల సిఐ రాఘవేందర్ రెడ్డి అతని పోలీస్ బృందం చాకచక్యంగా వ్యవహరించి వ్యాపారికి ఎవరైతే మహిళ ఫోన్ చేయడం జరిగిందో ఆ యొక్క ఫోన్ నెంబర్ ఆధారంగా మహిళను గుర్తించి విచారించగా ఆమెతో వ్యాపారికి ఫోన్ చేయించింది కొరివి ధనరాజ్ అని తెలపడంతో, పోలీసులు అతనిపై అతనికి సహకరించిన వారిపై నిఘా పెట్టి అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితుల నుండి ఒక పిస్టల్, పోలీసు యూనిఫాం, రెండూ కత్తులు, మూడు కోట్ల విలువ గల భూమి పత్రాలు, ఏడు సెల్ ఫోన్స్, హొండా కారును పోలీసులు స్వాదీనం చేసుకున్నట్లు డిసిపి వెల్లడించారు. అనంతరం పూర్తి వివరాలను పరిశీలించి నిందితులను రిమాండ్ తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ రాఘవేందర్ రెడ్డి ఎస్ఐలు వెంకటేష్, కే రాజు, హెడ్ కానిస్టేబుల్ గిరి, కానిస్టేబుల్ సందీప్ ఇతర పోలీస్ బృందం పాల్గొన్నారు.



## నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**పాలకుర్తి ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**

వాయిస్ టుడే తొర్రూర్ నవంబర్ 29 : నేడు తొర్రూరు పట్టణంలోని ఎంమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం, మరియు పట్టణం, రాయపర్తి, పెద్దవంగర, మండలాలకు చెందిన వివిధ గ్రామాలోని 163 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు 56,లక్షల 42, వేల 500 రూ,, విలువగల ఛేక్కులను లబ్ధిదారులకు పంపించేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డీ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ... ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి గారు అన్నారు.. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు, నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు, రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. సంక్షేమ పథకాలు,అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని,అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు, నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా,తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి , మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**ఎం జీ ఎం ఆసుపత్రి ఆవరణ లో అభివృద్ధి పనుల పరిశీలన**



వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 29: వరంగల్ నగరం లో ఎం జీ ఎం ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎం జీ ఎం ఆసుపత్రి ఆవరణ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన కలెక్టర్ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న ఇందిరమ్మ క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతం గా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

అనంతరం ఆసుపత్రి ఆవరణ లో నూతనంగా నిర్మించిన 6 ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల పునరుద్ధరించి సుందరీకరించిన పేషెంట్ వెయిటింగ్ హాలు, వయోవృద్ధుల కోసం నిర్మించిన ఓపి గది తోపాటు రోగుల అవసరార్థం నిర్మించిన టాయ్ లెట్ల ను పరిశీలించిన కలెక్టర్ త్వరగా రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. డయాలసిస్ విభాగంలో నీటి కొరత వల్ల డయాలసిస్ జరగడం లేదని కలెక్టర్ దృష్టికి రోగులు తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ బోర్ వెల్ తో పాటు పైప్ లైన్ వేయించడం జరిగిందని ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి తక్షణమే డయాలసిస్ ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సూపరిండెంట్ డా.కిషోర్ కుమార్, ఆర్ ఎం ఓ లు మురళి, శ్రీనివాస్, శశి, డి ఎంసీ రేణుక తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్‌లోని విద్యార్థులకు నాణ్యతమైన ఆహారం అందించాలి

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆరోగ్య కరమైన జీవన శైలిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ హాస్టల్ లోని విద్యార్థులకు సురక్షితమైన ఆహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతురావు ఆధ్వర్యంలో జిల్లాలోనే మొదటిసారిగా పైలెట్ ప్రాజెక్టుగా గురుకుల పాఠశాలల హాస్టల్ లోని వార్డెన్లకు, వంట చేసే సిబ్బంది, సహాయ సిబ్బందికి చాగంటి ఆంజనేయులు, వివేక్,ఎఫ్ ఎస్ ఏస్ఏ ఐ ట్రైనిస్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వంట చేసే విధానము, శుచి శుభ్రత, విద్యార్థులకు శుభ్రమైన ఆరోగ్య కరమైన ఆహారం అందించే విధానముపై ఫుడ్ సేఫ్టీ ఫాస్ట్ ట్రాక్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లోని విద్యార్థులకు గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అందించే ఆహారము శుభ్రమైనదిగా ఆరోగ్యకరమైనదిగా ఉండాలని సూచించారు. ఈ విషయాలలో ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రైనీస్ చెప్పే విషయాలను శ్రద్ధగా విని పాటించాలని తెలియజేశారు. ట్రైనీలు మాట్లాడుతూ వంట చేయడానికి సేకరించే కూరగాయలు,ఆకుకూరలు,నూనె, పిండి,పప్పులు,మొదలైన ఆహార పదార్థాలు శుభ్రమైనవిగా ఆరోగ్యకరమైనవిగా ఎఫ్ ఎస్ ఏస్ఏ ఐ గుర్తింపు ఉండేటట్లు చూసుకోవాలని,ఎక్సపైరీ డేట్లు చూసుకోవాలని నాణ్యత లోపం లేకుండా చూడాలని అన్నారు. వంట చేసే సామాగ్రిని శుభ్రంగా కడగాలని, తాగడానికి అందించే నీరు శుభ్రమైనదిగా ఉండేటట్లు చూసుకోవాలని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ కూడా చెక్ చేస్తూ ఉండాలని,వంటగది, భోజనశాల కూడా ఎప్పటికప్పుడు శు భ్రం చేస్తూ,ఈగలు,దోమలు,ఎలుకలు బొద్దింకలు వంటి కీటకాలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలని, కూరగాయలకు గాలి వెలుతురు తాకేటట్లు ఉండాలని కుళ్ళిన కూరగాయలు,ఆకుకూరలు వాడకూడదని వంట చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాళ్లకు గోర్లు, చేతులకు గోర్లు ఉండకూడదని వంట వండేటప్పుడు, వడ్డించేటప్పుడు తప్పకుండా చేతులు సబ్బు తో శు భ్రపరుచుకోవాలని అన్నారు. వంటగదిలో ఉన్నప్పుడు తలకు వస్త్రము (టోపి ) ధరించాలని చేతులకు గ్లౌజులు వేసుకోవాలని శుభ్రంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్,అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి,ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్,ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిలూదిన దినం





**తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాకారం చేసిన వీరుడు కేసీఆర్**

**తెలంగాణ ఉద్యమంలో ఓరుగల్లు ఉద్యమ వీరులది ప్రత్యేక స్థానం**

**గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలంగాణ వాదాన్ని విస్తరింపజేసిన నాయకుడు కేసిఆర్**

**– మాజీ ఛీఫ్ విప్ దాస్యం, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మికాంతరావు, ఎమ్మెల్సీ వాణీ దేవి**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: 'తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో' అని నినాదాన్ని ఇచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించిన రోజు నవంబర్ 29 అని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ 2001 నుంచి 2014 స్వరాష్ట్రం సాధించే వరకు సాగిన పోరాట, ఉద్యమ నేపథ్యాలు అనేకం 60 ఏండ్ల తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాకారం చేసిన వీరుడు కేసీఆర్ అని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, గులాబీ శ్రేణులు, సబ్బండ వర్గాలు ఏకమై తెలంగాణ కోసం పోరాటం చేసారన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సైతం వెనకాడలేదని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పదవులను తృణప్రాయంగా వదిలేశామన్నారు. మనసా, వాచా, కర్మణా తెలంగాణ కోసం 2001 నుంచి 2014 వరకు మనం అందరం కలిసి కొట్లాడమన్నారు. అన్ని వర్గాలను, అన్నికులాలను కలుపుకొని ఉద్యమించడం జరిగిందని వినయ్ భాస్కర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఓరుగల్లు ఉద్యమ వీరులది ప్రత్యేక స్థానం మీ అందరితో పాటు నేను ఉద్యమంలో భాగమైనందుకు సంతోషిస్తున్నాను అని అన్నారు. ముఖ్య అతిథి ఎమ్మెల్సీ వాణీ దేవి మాట్లాడుతూ దిక్షా దివస్ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లాలో ఘనంగా నిర్వహించామన్నారు.

రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మికాంత రావు మాట్లాడుతు నిఖార్సైన ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటే ధ్యేయంగా పనిచేసిన ఉద్యమ నాయకుడు గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలంగాణ వాదాన్ని విస్తరింపజేసి తెలంగాణను సాధించిన తెలంగాణ ముద్దుబిడ్డ కేసీఆర్ అని అన్నారు. మొదట అదాలత్‌లోని అమరవీరుల స్థూపానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాలినడకన నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్, అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని తెలంగాణ తల్లికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తదనంతరం ఏర్పాటు చేసిన ఉద్యమ ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కార్యక్రమం చివరలో ముఖ్య అతిథులకు మెమొంటోలు అందించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ బాబు, చల్లా ధర్మారెడ్డి, మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు, మాజీ జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**సభ స్థలిని పరిశీలిస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



కరీంనగర్ నవంబర్ 29(వాయిస్ టుడే): కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనీ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ మైదానం సభ స్థలిలో భూమి పూజ చేసి ఏర్పాట్లను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఎల్ఐసి ఉద్యోగులు, డాక్టర్లు లు వివిధ రంగాల ప్రముఖులు, భారీ ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.. ఆయన వెంట వి రవీందర్ రెడ్డి, ఎర్రం శెట్టి మునిందర్ ,మహిపాల్ రెడ్డి,యూత్ లీడర్ కోమటిరెడ్డి అశోక్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్

కరీంనగర్ నవంబర్ 29(వాయిస్ టుడే)కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా పి.డి.ఎస్. బియ్యం, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సాంబమూర్తి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళా అభ్యున్నతికి పెద్దపీట: ఎమ్మెల్యే నాయిని







**మహిళా ఆర్థికభివృద్ధికి ఈ పథకం గొప్ప అవకాశం**

**అక్క, చెల్లెళ్ళతో సరదాగా ముచ్చట్టించిన ఎమ్మెల్యే**

**హిందూ స్మశాన వాటికను ప్రారంభించిన ఎమ్మెల్యే**

హనుమకొండ, వాయిస్ టుడే: ఇందిరామ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంమహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నదని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబన కోసం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం"మహిళ శక్తి క్యాంటీన్"ను కాజీపేట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించిందని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు రూ. 500లకే వంట గ్యాస్, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణలో దిగ్విజయంగా కొనసాగుతోంది. మహిళల మౌళిక వసతుల కల్పనలో ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అక్క, చెల్లెళ్ళతో సరదాగా ముచ్చట్టించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయ శ్రీ రజాలీ, తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు అబుబక్కర్, నాయకులు పసునూరి మనోహర్, మహ్మద్ అంకుష్, జయాకర్, అరూరి సాంబయ్య, అజ్గర్, భరత్, రమేష్, వీరేష్, మున్సిపల్ కమీషనర్ అశ్విని తనాజీ వాకాడే, తహసీల్దార్ బావుసింగ్, డిప్యూటీ కమీషనర్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**హిందూ స్మశాన వాటికను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

ప్రజల సహకారంతో ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత ప్రజా సమస్యల నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వడ్డేపల్లిలో 1.20కోట్లతో నిర్మించిన హిందూ స్మశాన వాటికను ఎమ్మెల్యే ప్రారంభించారు. చాలా ఏళ్లుగా స్థానిక ప్రజలు అవస్తలు పడుతున్న తరుణంలో ప్రజల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి నిర్ణత సమయంలో పూర్తి చేసిన సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. వడ్డేపల్లి ప్రజల ఏ సమస్యనైనా నా దృష్టికి వచ్చిన త్వరతి కాలంలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో వడ్డేపల్లి లో రూ.143లక్షలతో నూతన ప్రభుత్వ దావఖన కూడా నిర్మిచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వడ్డేపల్లి చెరువు మత్తడిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎలకంటి నాగరాజు, డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, తాళ్లపల్లి సుధాకర్, విజయ్ కుమార్, సీనియర్ నాయకులు తాళ్లపల్లి రవీందర్, మేరీ, మండల సమ్మయ్య, సోషల్ మీడియా నెహల్, మిడిదొడ్డి బిక్షపతి, గోపాల కిషన్, ఏనుకోటి కుమారస్వామి, అశోక్, ఏనుకొటి కిట్టు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## 43వ డివిజన్‌లో తెలంగాణ ఉద్యమ కారుల ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 29: గ్రేటర్ వరంగల్ 43,వ డివిజన్ బెస్తం చెరువు తిమ్మాపూర్ క్రాస్ రోడ్ దగ్గర దీక్షా దివాసు కార్యక్రమాన్ని ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమనీ కి ముఖ్య అతిది గా తెలంగాణ ఉద్యమకారుడు 45,వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమం లో అయన మాట్లాడుతూ తల్లీ తెలంగాణ సంకెళ్లు తెంచెందుకు నాడు ఆమరణ దీక్ష కు పూనిన ఉద్యమ నేత కేసీఆర్ ఉక్కు సంకల్పానికి ప్రతీక ఈ దీక్ష దివాస్ అని, స్వరాష్ట్ర పోరులో మైలురాయి గా నిలిచి తెలంగాణ అజరామర చరిత్ర కు విరోచిత సంతకమైన దీక్ష దివస్ కు 15 ఏండ్లు నిండిన సందర్భంగా తెలంగాణ బాపు కెసిఆర్ గారి ఉద్యమ స్ఫూర్తి నీ స్మరించుకుందామని ఆయన పోరాట గాథ ను భావితరాలకు వినిపిద్దామన్నారు. ఈ కార్యక్రమం ఇల్లందుల రవి సూరన్న, క్రాంతి,వి సదన్న, జోరికే సదన్న, ఎర్ర సాంబన్న, ఈద ప్రభాకర్,జగపతి, కిరణ్, శేఖర్,రాకేష్,ఉదయ్, గోవర్ధన్, గౌస్ పాషా, నజీర్, సురేష్,విజయ్,పవన్, మల్లన్న,ప్రభాకర్,విశ్వతేజ, దూదే రవి, వీరస్వామి, ప్రసాద్ దీక్షలో పాల్గొన్నారు.




## కార్పొరేటర్ మరుపల్లి రవి ఆధ్వర్యంలో ఉద్యమకారుల దీక్షా దివాస్ కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 29: తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదం తో బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉద్యమ నేత నేటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం వల్లనే మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు మురుపల్ల రవి అన్నారు. 29 నవంబర్ 2009 న కేసీఆర్ దీక్షకు పార్టీ దీక్ష దివాసుగా ప్రకటించడం వలన కరీమాబాద్ చెట్లలొల్ల గడ్డ వద్ద ఉద్యమకారులతో కలసి 29 నవంబర్ 2009 వ రోజున ఉద్యమ కారుల సమక్షంలో దీక్ష దివస్ నిర్వహిస్తున్న మరుపల్ల రవి అరెస్ట్ అయి జైలు జీవనం గడిపిన ఉద్యమకారులతో శుక్రవారం నాడు దీక్ష దివాస్ ఏర్పాటుచేసి అయన మాట్లాడినారు. తెలంగాణ రాష్ట్రం కోసం తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేయడం వలననే అప్పటి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి డిసెంబర్ 9వ తారీఖున తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ప్రకటించి కొద్ది రోజుల తర్వాత వెనుకడుగు వేయడం తో కేసీఆర్ పిలుపుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉద్యమించినారని, 29వ తారీఖున బస్సు పగలగొట్టిన కేసుల్లో 15 మంది ఉద్యమకారులను తన నాయకత్వంలో అరెస్ట్ చేసి జైలుకు పంపినారని, అదే రోజు ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ను అరెస్ట్ చేసి వరంగల్ జైలు కు తీసుకువచ్చిరని తమ బ్యారక్ కు కేటీఆర్ వచ్చిరని అయన అన్నారు. ఇప్పటికీ ఉద్యమకారులందరూ కేసీఆర్ వెంటనే ఉన్నారని మళ్లీ కేటీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవరకు కృషి చేస్తామని అయన అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు దిడ్డి కుమార్ స్వామి, సిద్ధం రాజు లు జైలు జీవనం గడిపిన , మేకల ఎల్లయ్య, అంకం దేవానంద్, కెంచ ఆనంద్, ప్రమీల దేవి, తాళ్ల ఉమాదేవి, పప్పుల మంజుల, వనం కుమార్ లకు పూలదండలను వేసి అయన దీక్షను ప్రారంభించినారు కార్యక్రమం లో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి మసూద్ ఉద్యమ కారులు మొలంగురి నెల్సన్, శెంకేసి లింగమూర్తి, కొంతం మోహన్, తుమ్మరపేల్లి రమేష్, బొల్లం సంజీవ్, సోమ మధుకర్, రాజకుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే అర్హత లేదు: బిజెపి

**గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో తరలిపోయిన కోచ్ ఫ్యాక్టరీ**

**వరంగల్ ప్రజలకు, కాజీపేట ప్రజలకు దక్కిన గౌరవం**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: కోచ్ ఫ్యాక్టరీ విషయంలో కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే అర్హత లేదని బిజెపి నాయకులు అన్నారు. శుక్రవారం కాజీపేట మీడియా పాయింట్ లో మాజీ కార్పొరేటర్ రామలింగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాయంలో పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేట నుంచి వెళ్ళిపోయిందన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట డివిజన్ గా చేస్తామని హామీలిచ్చి రాష్ట్రంలో మరియు కేంద్రంలో అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరోజు చేయలేదు కానీ మేం ఈరోజు తెచ్చాం అనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈరోజు మన భారత ప్రధాని నరేంద్ర మోడీ మన వరంగల్ కు కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట డివిజన్ గా ఇవ్వడం వరంగల్ ప్రజలకు కాజీపేట ప్రజలకు దక్కిన గౌరవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, వన్నాల శ్రీరాములు, అరూరి రమేష్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, నాయకులు వెంకటనారాయణ, రంజిత్, బన్న ప్రభాకర్, దేవేందర్ రెడ్డి, చిర్ర నర్సింగ్ గౌడ్, చాంద్ పాషా, కొత్త రవి, ఉడతల బాబు, భగవాన్ దాస్ ఉపాధ్యాయ, మహేందర్, స్వామి, శ్రవణ్, యాదవ్, కేదారి యాదవ్, చేపూరి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 30 నవంబరు 2024




## దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ నవంబర్ 29(వాయిస్ టుడే)దివ్యాంగుల కోసం ప్రతి సోమవారం మధ్యాహ్నం ఒకటి నుండి రెండు గంటల వరకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన వాహనాల రిజిస్ట్రేషన్లకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు సీట్ల కేటాయింపు పై సంస్థకు లేఖ రాస్తామని పేర్కొన్నారు. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలకు చేయూతనిస్తామని, ప్రైవేట్ సంస్థల ద్వారా దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. సదరం మెడికల్ క్యాంపు కోసం ఆన్లైన్ స్లాట్ అందుబాటులో ఉందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పలు రంగాల్లో సేవలు అందించిన దివ్యాంగులకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం ద్వారా ప్రశంసా పత్రాలు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ వేణుమాధవ్, డి ఆర్ డి ఓ శ్రీధర్, దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి, ప్రజా ప్రభుత్వంపైన అసభ్య పోస్టులు పెడితే ఊరుకోబోం

### మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్

ఇల్లంతకుంట :ఇల్లంతకుంట మండలంలో టిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన గానీ,ప్రజా ప్రభుత్వం పైన గానీ వాట్సాప్ గ్రూపులో కానీ సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన పోస్టులు పెడితే ఊరుకోబోమని మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ హెచ్చరించారు.అలాంటి వారి మీద చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోలిస్ స్టేషన్ కి వెళ్లి ఎస్సై కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పైన, నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి నరేష్, మైనార్టీ మండల అధ్యక్షుడు జమాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం ఎల్లారెడ్డి,ఒగ్గు రమేష్,గొడుగు నర్సయ్య, కంకటి ప్రభాకర్,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి అంతగిరి శ్రీనివాస్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయివర్మ,పల్లె శేఖర్ తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు పెద్ద పీట

**మండలంలోని ఆయా నూతన గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవం**

**హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహితం చేయాలి**

**శుక్రవారం సభలో అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం**

చిగురుమామిడి (వాయిస్ టుడే): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని అంగన్వాడీ, ప్రీ ప్రైమరి స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. చిగురుమామిడిలో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన, నవాబుపేట, ముదిమాణిక్యం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో కలెక్టర్ పమేల సత్పతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుక్రవారం సభలో మాట్లాడారు. మంత్రితో సహా అధికారులందరూ సభలో ఏర్పాటు చేసిన కుర్చీల్లో కాకుండా క్రింద కూర్చొని సభ నిర్వహించడం విశేషంగా నిలిచింది. మహిళలు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పెళ్లితో సంబంధం లేకుండా తర్వాత కూడా చదువుకోవాలన్నారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి హోటల్, ఫంక్షన్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పమేల సత్పతితో కలిసి గర్భిణులకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీఓ బాసం మధుసూదన్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు పన్యాల అనురాధ, గొల్లపల్లి ధనలక్ష్మి, బెజ్జంకి సంపూర్ణ, ఉల్లెంగుల ఇందిర, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశేష అలంకరణలో నూకాలమ్మ దర్శనం

జంగారెడ్డిగూడెం, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) : జంగారెడ్డిగూడెం పట్టణానికి ఉత్తరాన, కొంగుబంగారమై పట్టణ ఇలవేల్పు దేవతగా వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మ వారు శుక్రవారం సందర్భంగా విశేషాలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కళ్యాణకళా వేదిక వద్ద ఉత్సవమూర్తికి పంచామృతాలు, పుణ్య నదీజలాలు మరియు వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. మూల విరాట్ కు ఏకాదశ హారతి పూజలు, వేదదర్బారు సేవ, చతుర్వేద స్వస్తి , నీరాజన మహామంత్ర పుష్పం మరియు సాయం సంధ్యా హారతి పూజలు అర్చక స్వాములు నిర్వహించారు.

ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ,2019, మే నెల 19వ తేదీన అమ్మ వారి ఆలయ ప్రతిష్ఠ చేసి, ఆనాటి నుండి ఈనాటి వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో,అమ్మ వారికి వివిధ రకాలైన ఉచిత సేవలు, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలు అమ్మ వారి



దివ్య అనుగ్రహంతో, గ్రామ భక్త మహా జనుల సహాయ సహకారాలతో మరియు పలు సేవా బృందాల ఉచిత సేవలతో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా అమ్మ వారికి సుమారు ఇరవై అయిదు కేజీల వెండి చీర తయారు చేయించే బృహత్తర కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గతంలో ఆర్.డి.ఓ. గా పనిచేసిన శ్రీమతి వై.వి.ప్రసన్నలక్ష్మి, విఘ్నేశ్వరుడుదంపతులు(విజయవాడ)25తులాల వెండిని అమ్మ వారి వెండి చీర నిమిత్తం అందజేసారని తెలిపారు.

అమ్మ వారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మ వారి వెండి చీర తయారీలో భాగస్వాములై,అమ్మ వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని రాజాన విజ్ఞప్తి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులు మరియు గ్రామ భక్త మహా జనులు పాల్గొని భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలక్కుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలిపారు.




## గణిత టాలెంట్ టెస్ట్

కోదాడ/నడిగూడెం :నవంబర్ 29(వాయిస్ టుడే ప్రతినిధి) శ్రీనివాసరామానుజం జన్మదిన సందర్భంగా దశరథ ఫౌండేషన్ వారి సహకారంతో తెలంగాణ మ్యాథ్స్ ఫోరం నడిగూడెం మండల శాఖ పక్షాన నిర్వహించినటువంటి గణితం టాలెంట్ టెస్ట్ మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బహుమతి ప్రధానోత్సవానికి నడిగూడెం మండల విద్యాధికారి బాజా ఉపేందర్ రావు , సిరిపురం ప్రధానోపాధ్యాయులు దర్రా ఉపేందర్ ,నడిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , దశరథ ఫౌండేషన్ తరపున జి రామదాసు జెడ్ పి హెచ్ ఎస్ రామాపురం , తెలంగాణ గణిత ఫోరం నడిగూడెం మండల బాధ్యులు ప్రకాష్ రెడ్డి , శ్రీదేవి , చైతన్య , వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగినది. ఈ టాలెంట్ టెస్ట్ నందు తెలుగు మీడియం నుండి మొదటి బహుమతి రాము జెడ్పిహెచ్ఎస్ రత్నవరం, రెండవ బహుమతి లోకేష్ జడ్పీహెచ్ఎస్ రత్నవరం, మూడో బహుమతి త్రివేణి జెడ్పిహెచ్ఎస్ వల్లా పురం, ఆంగ్ల మాధ్యమం నుండి %ాఖ% నజ్మీన్ జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ నడిగూడెం, రెండవ బహుమతి సురేష్ జడ్.పి.హెచ్.ఎస్ సిరిపురం మూడో బహుమతి , రేష్మ జెడ్పిహెచ్ఎస్ సిరిపురం, గురుకుల పాఠశాల నుండి మొదటి బహుమతి సాయి రిషిత తెలంగాణ గురుకుల పాఠశాల నడిగూడెం, రెండవ బహుమతి ఐశ్వర్య తెలంగాణ మోడల్ స్కూల్ కరివిరాల, మూడో బహుమతి హిర్మ బిందు తెలంగాణ గురుకుల పాఠశాల నడిగూడెం, ఎంపిక కావడం జరిగినది వారికి బహుమతి ప్రధానం చేస్తూ వక్తలు వారి యొక్క ప్రతిభను అభినందించారు.



## రామకోటి రామరాజు జన్మదినం సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు ఘన సన్మానం**

**లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం: రామకోటి రామరాజు**

వాయిస్ టుడే నవంబర్ 29( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు జన్మదినం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో రామకోటి రామరాజును శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణి కార్యక్రమంలో రామకోటి రామరాజు పాల్గొని అందరికీ అల్పాహారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుండి సేవా చేస్తున్న లయన్స్ క్లబ్ ని ప్రత్యేకంగా అభినందించారు. సేవా చేయడం అందరికీ సాధ్యం కాదని మనసున్న మహారాజులకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, దొంతుల సత్యనారాయణ,సామజిక కార్యకర్త సాధక్ పాషా, రాము లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15వ తేదీన జరిగే ధర్మ సమాజ్ పార్టీ జిల్లా మహాసభ (ప్లీనరీ)ని విజయవంతం చేయండి

### ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్



వాయిస్ టుడే నవంబర్ 29( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): సిద్దిపేట జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ( డి.ఎస్.పి ) జిల్లా కార్యాలయంలో పార్టీ మహాసభ (ప్లీనరీ) కరపత్రాన్ని ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్ జిల్లా ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ఉన్న 93 శాతం మంది బీసీ ఎస్సీ ఎస్టీ అగ్రకుల పేదల తరపున రాజ్యాధికార యుద్ధం చేసి అణగారిన కులాలకు రాజ్యాధికార ఫలాలను అందించడం కోసమే ఈ తెలంగాణ గడ్డ మీద ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. ధర్మసమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లాలో ప్రారంభించబడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా డిసెంబర్ 15వ తేదీన జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు, అగ్రకుల పేదలు, ప్రజాస్వామ్యవాదులు, రాజ్యాంగ ప్రేమికులు అందరూ పెద్ద మొత్తంలో సహకరించి సభ విజయవంతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.బి. రాజు, జిల్లా నాయకులు వేముల ప్రసన్న, చెంచల ఎల్లన్న, మహంకాళి సురేష్ లు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటి విద్యార్థుల ఉద్యోగ జాతర

### టిసిఎస్ కంపెనీలో 138 మందికి ఉద్యోగాలు

అనంత పురం నవంబర్ 29 వాయిస్ టుడే: శింగనమల నియోజక వర్గం బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం లో ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ( అటానమస్) ఇంజనీరింగ్ కళాశాలలోని 2025 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ కు చెందిన 138 మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టీసీఎస్ లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు.138 మందిలో ఇద్దరికి ప్రైమ్ ఆఫర్ తో ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.9 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు వచ్చాయి. డిజిటల్ ఆఫర్ తో 21 మందికి సంవత్సరానికి రూ.7 లక్షల ప్యాకేజ్ తో, నింజా ఆఫర్ తో 115 మందికి సంవత్సరానికి రూ. 3 లక్షల ప్యాకేజ్ తో ఉద్యోగ అవకాశాలు వచ్చినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాశాలలో ఎక్కువ శాతం ఉద్యోగ అవకాశాలు పొందడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం అందించిన ఫీజు రీయంబర్స్మెంట్ ద్వారా చదువుకొని ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఎక్కువమంది ఉన్నారన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలి అంటే చదువే మార్గమన్నారు. ఉద్యోగాలు సాధించిన వారిని మరి కొంతమంది విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదరికానికి చదువు అడ్డు కాదని కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రముఖ గ్లోబల్ ఐటి సేవల కంపెనీలలో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ుజూ%)లో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేసింది.విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు ఉద్యోగం సాధించడానికి కృషి చేసిన ఎస్ఆర్ఐటి యాజమాన్యానికి, బోధకులకు ధన్యవాదాలు తెలిపారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చిన తమకు కళాశాల యాజమాన్యం చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకొని ఉన్నత స్థాయికి తీసుకొచ్చినందుకు రుణపడి ఉంటామన్నారు.








## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

రామకృష్ణాపూర్ నవంబర్ 29 (వాయిస్ టుడే): క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం చైర్ పర్సన్ జంగం కళ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో (25) అంశాలతో కూడిన ఎజెండాను జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్ ప్రదీప్ కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించడం జరిగింది. ఇట్టి అంశములను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ గద్దె రాజు, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి ,కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్స్ సభ్యులు ,మేనేజర్ డి.స్వామి, రెవెన్యూ అధికారి కే.సతీష్, ఏ.అచ్యుత్, ఎం.ఏ.ఈ, రాజ్ కుమార్ టి.పి.ఎస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలలో అత్యంత పేదలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 29: పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ మరియు జిల్లాలో నెలకొన్న భూ సమస్యలపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు జిల్లాలోని అందరు తాసిల్దారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ, అశ్వరావుపేట, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. కరకగూడెం చర్ల మండలాలు ఆరు మూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్ అంతరాయం, నెట్వర్క్ సమస్య డేటా ఎంట్రీ ఆపరేటర్లు కొరత ఉన్నందువలన బూర్గంపాడు మండలం డేటా ఎంట్రీ ప్రక్రియ



పూర్తి అయిన తర్వాత కరకగూడెం చర్ల మండలం డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని, భద్రాచలం ఆర్డీవో ని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు.

జిల్లాలో పూర్తి అయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు ఎంపిక కు తాసిల్దారులు అందరూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించి పేదలలో అత్యంత పేద వాళ్లకు మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెలలో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించాలన్నారు. తాసిల్దారులందరూ ఈరోజు తమ పరిధిలోడికి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పేదవారిని గుర్తించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తాసిల్దారులు గుర్తించిన పేదవారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని కొత్తగూడెం భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఉద్యోగస్తులు ఎటువంటి పైరవీలు లేదా అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు అని కలెక్టర్ హెచ్చరించారు.

జిల్లాలో ఎవరైనా గిరిజనేతరులకి విభజన పేరుతో పట్టా మార్పు లేదా భూమి అమ్మకానికి అధికారులు సహాయం చేస్తే వారిని సస్పెండ్ చేయడంతో పాటు వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.



## మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరించిన మాల సంఘం జిల్లా అధ్యక్షులు దొంత సత్యం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండలం రామాజీపేట మధీర అహ్మనగర్ లో శుక్రవారము మాలల సింహ గర్జన పోస్టర్ ను మాల సంఘం జిల్లా అధ్యక్షులు దొంత సత్యం మరియు మాల కులస్తులు ఆవిష్కరించారు. డిసెంబర్ 1 తారీఖున హైదారాబాద్ పెరెడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన కు మాలలు అధిక సంఖ్యలో పాల్గొన్ని సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మంచాల కిష్టయ్య, మంచాల శ్రీలత, మంచాల సత్తయ్య, నీలం నర్సయ్య, యాట నర్సింహులు, యాట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: భక్తుల కొంగుబంగారం తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ గిరిప్రదక్షిణలో శుక్రవారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షణ కొండ చుట్టూ రెండున్నర కిలోమీటర్లు సాగింది. అంతకుముందు దీపాలను వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు, వైకుంఠ ద్వారం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి, యాదగిరిశుడి జన్మ నక్షత్రమైన స్వాతీ నక్షత్రం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్,యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు, తెలంగాణ రాష్ట్రం నుండి ఆలేరు నియోజకవర్గం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అజ్ఞాత దళ కమాండర్ను అరెస్టు చూపిన పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 29: శుక్రవారం కొమరారం పోలీస్ వారు పూణెం రమేష్ బాబు అలియాస్ రమేష్ అలియాస్ బాబు అలియాస్ వినోద్, సిపిఐ ఎంఎల్ ఎన్.డి అజ్ఞాత దళ కమాండర్ , గ్రామం ఎల్లా పురం, ఇల్లందు మండలం అను వ్యక్తిని అరెస్టు చేయడం జరిగింది. పూనం రమేష్ 2013 నుండి అజ్ఞాత దళంలో తిరుగుతున్నాడు. గతంలో ఇతనిపై వ్యాపారస్తులను బెదిరించిన కేసులు, ఫారెస్ట్ ఆఫీసర్లను బెదిరించిన కేసులు కలవు.పూనెం రమేష్ పై ఇల్లందు సబ్ డివిజన్లో మొత్తము 06 కేసులు కలవు. అజ్ఞాతంగా పనిచేస్తున్న దళ సభ్యులు నాయకులు స్వచ్ఛందంగా తమంతట తాముగా జనజీవన స్రవంతిలో కలవాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ నుండి విజ్ఞప్తి చేస్తున్నాము. జనజీవన స్రవంతిలో కలిసిన వారికి గౌరవప్రదమైన తగిన పునరావాసం తెలంగాణ ప్రభుత్వం కల్పించడానికి సిద్ధంగా ఉంది.మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ మాయ చేస్తూ అమాయకుల వద్ద నుండి చందాల రూపంలో దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారు,డబ్బులు ఇవ్వకుండా నిరాకరించిన వారిని బెదిరిస్తున్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అమాయకపు ఆదివాసి ప్రజలను, వ్యాపారస్తులు ను,కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవరైనా అజ్ఞాత దళ నాయకులమని చెప్పి డబ్బులు వసూలు చేసిన, బెదిరించిన పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము.

## చదువుతోపాటు క్రీడలు అవసరం

**నిత్యం సాధన చేయ్యండి**

**పథకాలు సాధించడంలో ప్రథమంలో నిలవండి**

**ముఖ్య అతిది లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ మన్నెం జవహర్ రెడ్డి**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 29: శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని చుంచుపల్లి మండలం బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ. చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బూరుగు నీరజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న జోన్ చైర్మన్ లయన్ మన్నెం జవహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మైదానంలో ప్రతిరోజు ఒక గంట క్రీడలకు సమయం కేటాయించాలని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నవారే చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ నియామకాల్లో, ఉన్నత చదువుల్లో క్రీడా రిజర్వేషన్లు కూడా వినియోగించుకోవాలన్నారు. దేశ విదేశాల్లో క్రీడారంగంలో అత్యున్నత స్థాయికి వెళ్ళిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలియజేశారు. క్రీడా సామాగ్రి వితరణ దాత నల్గొండ లయన్స్ డిస్టిక్ చైర్పరసన్ లయన్ మదన్ మోహన్ రావు మాట్లాడుతూ. ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందించడం జరుగుతుందని నిత్యం పీఈటీల పర్యవేక్షణలో క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే విధంగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. గతంలో లాగానే రానున్న రోజుల్లో చదువుతోపాటు క్రీడారంగంలో రాణించే విద్యార్థిని విద్యార్థులకు లయన్స క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ముఖ్య అతిథి లయన్ జవహర్ రెడ్డి క్రీడా సామాగ్రి ని పాఠశాల విద్యార్థులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ లయన్స్ క్లబ్రెసిడెంట్ షేక్షస్తగిరి కార్యదర్శి లగడపాటి రమేష్ , లయన్స్ క్లబ్ సభ్యులు మొరిశెట్టి మోహనరావు , శ్రీధర రావు, బిక్కులాల్, కోటేశ్వర రావు, బుచ్చయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పోలీస్ సిబ్బందికి సన్మానం

రామకృష్ణాపూర్ నవంబర్ 29 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి,ఉన్నత అధికారుల మన్ననలు పొంది, తోటి సిబ్బందితో ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా ఉంటూ ప్రజల అభిమానం పొంది,బదిలీపై వెళ్తున్న నలుగురు హెడ్ కానిస్టేబుల్ లకు ఎస్.ఐ రాజశేఖర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## నిషేధిత మత్తు పదార్థాలు స్వాధీనం పోలీసులు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పరిధి పెద్దకందుకూర్ మేయిన్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా జుపిటర్ వాహనం పై బానుప్రసాద్ సన్ ఆఫ్ బాలయ్య అనే వ్యక్తి నిషేధిత మత్తు పదార్థాలు తరలిస్తుండగా 1కేజీ 400 మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



## అవేర్నెస్ ప్రోగ్రాం అవగాహన సదస్సు

కామారెడ్డి వాస్ టుడే నవంబర్ 29: యాడారం గ్రామంలోని వడ్డెర కాలనీలో వివిధ నేరాల గురించి వడ్డెర కాలనీ వాసులతో CIP బిక్నూర్ గ మరియు SIP మరియు సిబ్బందితో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. అందులో CIP మరియు SIP కాలనీవాసులతో మాట్లాడుతూ ఈమధ్య కంచర్ల గ్రామ శివారులోని వ్యవసాయ భూమి నందు మహిళ హత్య కాగా , అందులో నేరస్తులుగా యాడారం గ్రామ వడ్డెర కాలనికి చెందిన వ్యక్తులు నేరస్తులుగా ఉండగా , వారిని పోలీసు వారు అరెస్టు చేసి కోర్టుకు పంపడం జరిగినది. కావున ఎవరైనా ఏదైనా నేరం చేసినట్లయితే వారిని అరెస్టు చేసి కోర్టుకు పంపించడం జరుగుతుందని వివరించడం జరిగింది. మరియు కాలనీవాసులతో సైబర్ అవేర్నెస్ గురించి కూడా చెప్పడం జరిగింది. కావున అందరు మంచిగా ఉండి కలిసిమెలిసి ఉండాలని నేరాలు చేయవద్దని తెలుపడం జరిగినది.



## చెరువు అలుగు పూజలు చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణ ప్రధాన మంచినీటి సమస్య త్రాగునీటి సమస్య తీర్చే గుండ్లపల్లి తోపు గాని చెరువు అలుగు పూజలు చేసిన ఆలేరు ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్. బీర్ల ఐలయ్య మరియు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్,, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు,మరియు పార్టీ వివిధ శాఖల నాయకులు పాల్గొన్నారు.



## దేశయిబీడీ కంపెనీని దిగ్బంధించిన సిఐటియు బీడీ కార్మికులు

కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 29: పద్దిపేట్ దేశయి బీడీ కంపెనీ లో మేనేజ్మెంట్ మరియు టేకదారులు బీడీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని మాట ఇచ్చి కార్మికులను అందర్నీ పార్దిపెట్ సెంటర్కు రమ్మన్నారు కార్మికులందరూ వచ్చిన తర్వాత టేకదారులు మరియు యాజమాన్యం ముఖం చాటేసి రాకుండా ఎగొట్టారు దాంతో కార్మికులు కోపో దృక్తులైన కార్మికులు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆఫీసు ముట్టడించడం జరిగింది దీంతో యజమాన్యం దిగివచ్చి రేపటినుండి 2000 బీడీలు తీసుకోవడం బంద్ చేస్తామని అలాగే అగ్రిమెంట్ పేపరు ప్రతి బ్రాంచ్లో టే కదారులతో వ్రాసి కార్మికులకు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ ఒప్పందం మీడియా మిత్రులు పోలీస్ అధికారులు గ్రామ పెద్దలు యూనియన్ నాయకుల మరియు కార్మికుల సమక్షంలో ఒప్పుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ బి డి అండ్ సి గారి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్. మరియు జిల్లా కోశాధికారి సత్యం. జిల్లా నాయకులు శ్రీహరి. నాయకులు భాగ్యమ్మ. మంజుల. రాణి. మంజుల. జ్యోతి. లక్ష్మి. కళావతి. శ్రీలత మమత పాల్గొన్నారు.